తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త





## ప్రజాదర్బార్‌కి వెళ్ళినందుకే...

# నాపై దాడి!

**-నాకు ప్రాణహాని జరిగితే ముక్కా కుటుంబ వర్గీయులే**

**-అరవ శ్రీధర్ బాధితురాలు వీణ**



రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 3ప్రభాతవార్త : రైల్వే కోడూరు పట్టణంలో గురువారం ముక్కా రూపనందరెడ్డి ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్లో తాను రూపనందరెడ్డికి వినతి పత్రం అందజేసినందుకే తనపై ముక్కా రూపనందరెడ్డి, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, జనసేన రాష్ట్ర నాయకులు తాతంశెట్టి నాగేంద్ర లు కక్ష గట్టుకొని టోల్గేట్ వద్ద దాడి చేయించారని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బాధితురాలు హర్ష వీణ స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం విలేకరుల వద్ద ప్రస్తావించారు. గురువారం టోల్గేట్‌లోని శ్రీరామ పూజా కార్యక్రమాలకు పూజా సామాగ్రిని తీసుకుంటున్న సందర్భంలో ఒక్కసారిగా తనపై, తన న్యాయవాది తమ్ముడు గోపిపై అత్యంత క్రూరత్వంగా దాడి చేశారని స్థానిక పోలీస్ స్టేషన్లో రాతపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అనంతరం న్యాయవాది సాయి కృష్ణ ఆజాద్,హర్ష వీణ,గోపీలు విలేకరులతో మాట్లాడారు. అరవ శ్రీధర్ అనే ఎమ్మెల్యే తన క్లైంట్ హర్ష వీణను పెళ్లి చేసుకుంటాను అని శారీరికంగా అనుభవించి మోసం చేసిన సందర్భంలో కోర్టుకు వెళ్లి హర్ష వీణ బెయిల్‌తో తిరుగుతున్నారని, అయితే తన క్లైంట్ హర్ష వీణ ప్రతి కేసు విజయవంతంగా గెలుస్తున్నట్టడంతో దిక్కుతోచని స్థితిలో టిడిపి ఇన్చార్జ్ రూపనందరెడ్డి జనసేన నాయకులు తన క్లైంట్‌పై కక్ష పెంచుకొని సరైన సమయంలో గురువారం సాయంత్రం టోల్గేట్ నడి బజార్ నందు విచక్షణ రహితంగా గోపి అనే యువకుడ్ని, హర్ష విణను కొట్టారన్నారు. దీనిపై సంబంధిత పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టి కేసు మరియు అట్టెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి హర్షివిణ కు రక్షణ కల్పించే విధంగా పోలీసులు సహకరించాలని తన తమ్ముడు గోపిని ఎందుకు కొట్టారు. అని తెలియడం లేదని దానికిగాను తాతంశెట్టి నాగేంద్ర మరియు మరో కొంతమందిపై కేసు నమోదు చేయాలని వారు సీఐకి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆరవ శ్రీధర్ బాధితురాలు హర్షవీణా మాట్లాడుతూ గురువారం రూపానందరెడ్డి కార్యాలయంలో ప్రజా దర్బార్‌కు వెళ్లి వచ్చిన సందర్భంలో తనపై ఉద్దేశపూర్వకంగా మనసులో పెట్టుకొని గురువారం సాయంత్రం రూపనంద రెడ్డి ఆదేశాల మేరకు కొంతమంది జనసేన వారు దాడి చేశారని దీనిపై సుప్రీంకోర్టుకు కూడా వెళ్లి కేసు వేస్తామని ఈ కేసు విషయంలో రాజీ ప్రసక్తే లేదని తెలిపారు. తనకు, తమ కుమారుడికి, గోపి అనే యువకుడుపై చిన్న గాయపడిన దాని కారకులు రూపానందరెడ్డి, అరవ శ్రీధర్, తాతంశెట్టి నాగేంద్ర అని ముందుగానే ప్రజలకు, పోలీసులకు రాతపూర్వకంగా తెలియజేస్తున్నానని ఆమె విలేకరులకు తెలియజేశారు.

## స్థానిక పోరుకు...

# సన్నద్ధమవుతున్న పార్టీలు

**- అధికార తెదేపాలో పెరుగుతున్న ఆశావహులు -బరిలో ఉండాలని వైకాపా - చిత్తూరు జిల్లాలో మరింత పట్టుకు తెదేపా సన్నాహాలు - కుప్పంలో క్లీన్ స్వీప్ చేసేందుకు వ్యూహరచన**



కుప్పం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీ కాలం ముగియడం, త్వరలోనే మండల పరిషత్, జడ్పీటిసి పదవులకు సంబంధించి ఐదేళ్ల కాలపరిమితి ముగియనుంది. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో స్థానిక ఎన్నికల పోరుకు అధికార తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన కూటమిలతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. సర్పంచుల పదవీ కాలం ఏప్రిల్2తో ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈఏడాది సెప్టెంబర్ నెలలో స్థానిక ఎన్నికలు జరుగుతాయనే ఊహాగానాలు వస్తున్న నేపథ్య ంలో మరో నాలుగు నెలల సమయం ఉంటుంది. అప్పటిలోగా ఆయా పార్టీలు క్షేత్రస్థాయిలో తమ బలబలాలను పెంచుకునే పనిలో ఉంటాయి.

**అధికార తెదేపాలో ఆశావహులు అధికం :**

గ్రామీణ స్థాయిలో తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉంది. 44 ఏళ్లుగా తెదేపాకు కార్యకర్తలు కీలకంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసేందుకు అధికస ంఖ్యలో నాయకులు పోటీలో ఉన ్నట్లు సమాచారం. ఒక్కో పంచాయతీనుంచి ఐదునుంచి పదిమంది దాకా సర్పంచ్ సీటును నాయకులు ఆశిస్తున్నట్లు తెలిసింది. అయితే ఎంతమంది బరిలో దిగాలని భావించినా పార్టీ అధినేత, సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయమే పార్టీలో ఫైనల్ కాబట్టి లక్ ఎవరికి లభిస్తుందో వేచి చూడాల్సి ఉంది. మరో పక్క పార్టీలో ఎవరూ అసంతృప్తులకు లోనుకాకుండా పార్టీ అధిష్టాన ం చర్యలు తీసుకుంటోంది. మరో పక్క స్థానిక ఎన్నికలకు అటు కార్యకర్తలను, ఇటు కేడర్‌ను సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉంటే వైఎస్సా ర్సీ నేతలు కూడా స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆ పార్టీ నేతలు ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గాల్లో పార్టీ కేడర్‌తో సమావేశాలు జరుపుతున్నట్లు సమాచారం. ఇక జనసేన, బిజెపిలు కూటమి ప్రభుత్వంలో భాగస్వాములు కాబట్టి ఆ పార్టీలకు కూడా స్థానిక ఎన్నికల్లో కొన్ని చోట్ల స్థానాలు కేటాయించే అవకాశాలు ఉన్నాయి.

**కుప్పంలో క్లీన్ స్వీప్ చేసేందుకు వ్యూహం :**

సిఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం అయిన కుప్పంలో ఈసారి స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని నాయకులు వ్యూహరచన చేస్తున్నారు. ఇక్కడ 89 సర్పంచ్ స్థానాలు ఉన్నాయి. ఈ దఫా అన్ని సర్ప ంచ్ స్థానాలు, ఎంపిటిసి, జడ్పీటిసి స్థానాలు దక్కించుకోవాలని పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. ఇందుకు ఇప్పటినుంచే క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టారు. దీంతో పాటు చిత్తూరు జిల్లాలోని పలమనేరు, పూతలపట్టు, జిడి నెల్లూరు, నగరి, చిత్తూరు నియోజకవర్గాల్లో సైతం తెదేపా సత్తా చాటాలని ప్రయత్నాలు మొదలైనట్లు సమాచారం. విభజిత చిత్తూరు జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాల్లోను అధికార తెదేపా ఎమ్మెల్యేలే ఉండడం అధికార పార్టీకి స్థానిక ఎన్నికల్లో మరింత కలిసి వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా స్థానిక ఎన్నికలు పార్టీలకు ఎంతో కీలక ం అయిన నేపథ్యంలో మున్ముందు గ్రామీణ రాజకీయాలు ఊపందుకుంటాయనడంలో సందేహం లేదు.

## ప్రయాణికుల ప్రాణాలతో...

# ఆటలాడితే క్షమించం!



తిరుపతి రవాణ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: రాష్ట్రంలో పెరుగుతున్న బస్సు ప్రమాదాల నేపథ్యంలో తిరుపతి జిల్లాలో రవాణా శాఖ అధికారులు కఠిన చర్యలకు దిగారు. గత వారం రోజులుగా సూళ్లూరుపేట, రేణిగుంట ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. మొత్తం 1100 బస్సులను తనిఖీ చేయగా, నిబంధనలు ఉల్లంఘించిన 122 బస్సులపై కేసులు నమోదు చేశారు. ఏఐఎస్ 119 ప్రమాణాలు పాటించని 6 వాహనాలను స్వాధీనం చేసుకుని, మొత్తం రూ.16 లక్షల జరిమానాలు, పన్నులు వసూలు చేశారు. జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ, స్లీపర్ బస్సులు ఏఐఎస్ 052, ఏఐఎస్ 119 నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. అత్యవసర ద్వారాలు లేకపోవడం, అతివేగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ క్రమంలో బెంగళూరు నుంచి గౌహతికి వెళ్తున్న ఒక స్లీపర్ బస్సులో పరిమితికి మించి 25 మంది ప్రయాణికులు ఉండటం, అత్యవసర ద్వారాలు లేకపోవడం గమనించిన అధికారులు వాహనాన్ని సీజ్ చేశారు. ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యమని స్పష్టం చేసిన అధికారులు, ఇలాంటి తనిఖీలు ఇకపై నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ ప్రత్యేక తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు బృందాలుగా దామోదర్ నాయుడు, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, అతికానాజ్, మోహన్ కుమార్, రమణ నాయక్, ఆంజనేయ ప్రసాద్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం వ్యాపారుల...

# నిలువు దోపిడిని నివారించాలి

**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డిమాండ్**



ధాన్యంలో పరిశీలిస్తున్న వ్యవసా కార్మిక జిల్లా నాయకులు

శ్రీకాళహస్తి రూరల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీకాళహస్తి రూరల్ మండలంలో పర్యటించిన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రామానాయుడు అక్కుర్తి గ్రామంలో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్న పద్ధతిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సరైన పర్యవేక్షణలేక పోవడం, అదే విధంగా ఆర్భాటంగా ప్రకటించే దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయటం మీద సవతి తల్లి ప్రేమ ప్రభుత్వం చూపించడంతో రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఎండబెట్టి నిల్వ చేసుకునే సౌకర్యం కోత కోసిన వెంటనే అమ్మి వేస్తుండడంతో దాన్ని వ్యాపారులు దీన్ని అదునుగా తీసుకుని తేమ, తాలు, తరక పేరుతో దాదాపు 10 కేజీలకు పైగా రైతు నుండి మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎలక్ట్రానిక్ కాటాలతో కూడా మోసం చేస్తున్నారని రైతులని ఇన్ని విధాల మోసం చేస్తుంటే వారిని ఆదుకోవాల్సి న సంబంధిత అధికారులు మిల్లర్లు వ్యాపారులు ఇచ్చు లంచాల మధ్యలో తూగుచున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ప్రకటించిన కనీస మద్దతు ధరలకు కూడా కొనుగోలు చేయడం లేదని రైతుల వద్ద నుండి 80 కేజీల ధాన్యాన్ని బస్తాగాలెక్కించి 1700 రూపాయలు మాత్రమే వారికి ధర చెల్లించడం దుర్మార్గమని ఆయన తెలిపారు. ధాన్యం రైతాంగం దోపిడీకి గురికాకుండా నివారించుటకు, రైతాంగం తాము పండించిన పంటను ప్రభుత్వ గిడ్డంగులలో నిలవ ఉంచుకుంటే తగిన విధంగా రుణ సాయం అందించి వారి నాదుకోవాలని అదేవిధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని తాము పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకొనుటకు తగినంత కల్లాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ధాన్యం నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి గిట్టుబాటు ధర వచ్చినప్పుడు వారు అమ్ముకునే విధంగా వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బడ్జెట్లో కేటాయించు ధరల స్థిరీకరణ నిధులు ఏమైనాయని వాటి ద్వారా రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొని రైతాంగానికి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి సి. సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జే. గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ అధికారి నిర్వాకం!



పాకాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: పాకాల మండల కేంద్రంలో తూనికలు, కొలతల శాఖ అధికారిని అంటూ ఓ వ్యక్తి సాగించిన అక్రమ వసూళ్ల వ్యవహారం స్థానిక వ్యాపారులను కలవరానికి గురిచేసింది. ప్రభుత్వ నిబంధనల పేరుతో అమాయక వ్యాపారుల నుంచి అదనపు డబ్బులు గుంజుతూ, బెదిరింపులకు పాల్పడుతున్న సదరు వ్యక్తి వ్యవహారం శుక్రవారం వెలుగులోకి వచ్చింది.

**- అసలేం జరిగిందంటే:**

శుక్రవారం ఉదయం పాకాల మండల పరిధిలోని చిల్లర దుకాణాలు, చికెన్ సెంటర్లు మరియు సిమెంట్ షాపులకు ఒక వ్యక్తి చేరుకున్నాడు. తాను తూనికలు, కొలతల శాఖ అధికారిని అని పరిచయం చేసుకున్నాడు. మీరు వాడుతున్న ఎలక్ట్రానిక్ కాటాలు, తూనిక రాళ్లు సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసి సీల్ వేయాలి.. లేదంటే భారీ జరిమానాలు పడతాయి అని వ్యాపారులను భయపెట్టాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చలానా సుమారు రూ. 300 ఉండగా, సదరు వ్యక్తి మాత్రం తనిఖీ చార్జీల పేరుతో ఒక్కో షాపు నుంచి రూ. 1000 నుండి రూ. 2000 వరకు అదనంగా వసూలు చేయడానికి ప్రయత్నించాడు. ఎవరైనా ఎదురు తిరిగితే, మీ కాటా సరిగ్గా లేదు, ఇప్పుడే సీజ్ చేస్తాం అంటూ అధికారి హోదాలో రెచ్చిపోయాడు.

**- వ్యాపారుల నిలదీత:**

నకిలీ అధికారి రాయుడు ప్రవర్తనపై అనుమానం వచ్చిన కొందరు స్థానిక వ్యాపారులు, చుట్టుపక్కల వారు ఏకమై సదరు వ్యక్తిని ఐడి కార్డు చూపించాలని నిలదీశారు. పేరు, హోదా అడిగిన వెంటనే సదరు వ్యక్తి నీళ్లు నమిలి, అక్కడి నుంచి మెల్లగా జారుకున్నాడు.

**వ్యాపారుల ఆవేదన:**

అధికారుల పర్యవేక్షణ కరువు, ప్రతి మూడు నెలలకు, ఆరు నెలలకు ఎవరో ఒకరు అధికారులం అంటూ రావడం, వేల రూపాయలు వసూలు చేయడం సర్వసాధారణం అయిపోయింది. ఒక్కో షాపుకు వెయ్యి చొప్పున లెక్కించినా మండలం మొత్తం మీద లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారు. అసలు వీరు నిజమైన అధికారులో లేక నకిలీలో తెలియక మేము మోసపోతున్నాం అని వ్యాపారులు వాపోతున్నారు.

**కఠిన చర్యలకు డిమాండ్:**

ఇలాంటి మోసపూరిత తనిఖీలకు అడ్డుకట్ట వేయాలని, సంబంధిత శాఖాధికారులు స్పందించి నకిలీ వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని వ్యాపారస్తులు కోరుతున్నారు. వ్యాపారులు కూడా ఎవరైనా తనిఖీలకు వస్తే వారి అధికారిక గుర్తింపు కార్డులను తనిఖీ చేయాలని, అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇళ్ల బకాయిల కోసం...

# ఇంకెంత కాలం ఈ నిరీక్షణ !

**-పాత బకాయిలు రూ.900 కోట్లు చెల్లించేదెన్నటికీ..? -ఎన్టీఆర్ గృహాలకు ప్రభుత్వ బకాయిలపై ఆగ్రహం - ఇళ్ళ నిర్మాణ నిధులు ఇచ్చేది రాష్ట్రమా... కేంద్రమా**



చంద్రగిరి-ప్రభాతవార్త: 2014 నుండి 2019 వరకు అధికారం వెలగబెట్టిన టిడిపి ప్రభుత్వం నిరుపేదలు నిర్మించుకున్న ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో బకాయిలు చెల్లించకపోవడంపై ఇంకెంత కాలం నిరీక్షించాలంటూ కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ప్రస్తుత లబ్దిదారులు ఇప్పుడు ఇళ్ళ నిర్మాణాన్ని మధ్యలోనే ఆపుకొని చాలా మంది లబ్దిదారులు నిరీక్షిస్తున్నారు. ఇప్పుడు మీకు వచ్చేది రాష్ట్ర ప్రభుత్వ నిధులు కాదని, కేంద్రం ప్రభుత్వ నిధులు వస్తాయని, అప్పటి వరకు ఇళ్ళ నిర్మాణాలు చేపట్టకూడదని అధికారులు అంటున్నారు. ప్రస్తుత నిర్మాణంలో వున్న ఇళ్ళను జియో ట్యాగ్ చేసి, ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్సీకి అనుసంధానించబడినదని లబ్దిదారులకు అధికారులు తెలియజేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 2014-2019 మధ్య కాలంలో ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో పేదలు నిర్మించుకున్న ఇళ్ళకు నేటికీ సుమారు రూ.900 కోట్లు బకాయిలు చెల్లించాల్సివుందని వాపోతున్నారు. 2019-2024 మధ్య కాలంలో వైసిపి ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న కాలనీ ఇళ్ళ నిర్మాణా లకు మాత్రమే నగదు చెల్లిస్తున్నట్లు అధికారులు వెళ్ళడిస్తున్నారు. అయితే 2024 ఎన్నికలలో అఖండ విజయం సాధించిన కూటమి ప్రభుత్వం తమ బకాయిలు చెల్లిస్తుందని నిరీక్షిస్తున్న నిరుపేదలకు రెండేళ్ళు గడచిపోయినప్పటికీ పట్టించుకోక పోవడం పట్ల పెదవి విరుస్తున్నారు. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించి చేసే ఆర్థిక సాయంతో ఏ మాత్రం నివాసాలు నిర్మించుకునే స్థితి లేనప్పటికీ పేదలు తమ సొంతింటి కల నెరవేర్చుకోవడానికి అప్పులు చేసి మరీ ఇల్లు కట్టుకుంటున్నారు. అయితే ప్రభుత్వం చెప్పిన రీతిన బిల్లులు మంజూరు చేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో పట్టణ పేదలకు రెండు సెంట్లు, గ్రామీణ పేదలకు మూడు సెంట్లు స్థలాలు ఇస్తామని ప్రకటించిన చంద్రబాబు రెండేళ్ళు పూర్తయినా పట్టించుకోకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలపై వ్యతిరేకతతో కూటమిని అధికారంలోకి తీసుకువచ్చినప్పటికీ వైసిపి బాటలోనే కూటమి ప్రజాప్రతినిధులు సాగుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ప్రజాహిత పాలనపై దృష్టి సారించని పక్షంలో మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నారు.

**-ఎస్వీయూలో అంతర్గత యుద్ధం -సిబ్బందిలో పెరుగుతున్న ఆందోళన**

# బదిలీ పేరుతో వేధింపులు

తిరుపతి విద్య, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : ఎస్వీయూలో జరుగుతున్న అంతర్గత బదిలీలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. వర్సిటీలో పరిపాలన మార్పుల పేరుతో చేపడుతున్న చర్యలు ఉద్యోగుల్లో మిశ్రమ స్పందనకు దారితీస్తున్నాయి. ఒకవైపు పనితీరు మెరుగుపర్చేందుకు, కీలక విభాగాల్లో మార్పులు అవసరమని అధికారులు భావిస్తుండగా, మరోవైపు ఈ నిర్ణయాల అమలు విధానం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. గత కొంతకాలంగా కొన్ని విభాగాల్లో ఒకే సిబ్బంది కొనసాగుతున్న నేపథ్యంలో మార్పులు తీసుకురావాలని యాజమాన్యం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే, ఇటీవల జరిగిన బదిలీలలో పారదర్శకత లోపించిందని, ఎంపిక విధానం స్పష్టంగా లేకపోవడంతో ఉద్యోగుల్లో సందేహాలు పెరుగు తున్నాయి. ముఖ్యంగా, ఒక ఉద్యోగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఈ వివాదాన్ని మరింత తీవ్రమైంది. అనూహ్య బదిలీలు, ముందస్తు సమాచారం లేకపోవడం వంటి అంశాలు మానసిక ఒత్తిడికి కారణమయ్యాయని సహచరులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటన తర్వాత ఉద్యోగుల సంక్షేమం, మానసిక భద్రతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనే చర్చ మొదలైంది. ఇంకా, కొన్ని వర్గాలు అధికారుల నిర్ణయాల్లో వ్యక్తిగత ప్రభావం లేదా బాహ్య ఒత్తిళ్లు ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. అయితే ఈ అంశాలపై స్పష్టమైన ఆధారాలు బయటకు రాకపోవడంతో, అధికారికంగా స్పందన కోసం ఎదురుచూస్తున్నారు. మొత్తంగా చూస్తే, ఎస్వీయూలో జరుగుతున్న పరిణామాలు పరిపాలనా సంస్కరణల అవసరాన్ని సూచిస్తున్నప్పటికీ, వాటి అమలులో పారదర్శకత, సమానత్వం, ఉద్యోగుల భావోద్వేగాల పట్ల సున్నితత్వం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేస్తున్నాయి.



**- నోరు తెరిస్తే బదిలీ...ఎస్వీయూలో ఉద్యోగుల్లో ఆందోళన**

వర్సిటీలో పరిపాలనపై ప్రశ్నలు లేవనెత్తిన ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బదిలీల విషయంలో కొందరు ఉద్యోగుల్లో భయం నెలకొన్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉన్నత పదవిలోకి వచ్చిన ఓ అధికారి ప్రభావం ఎక్కువగా ఉందని వర్సిటీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తనకు పైస్థాయి నాయకుల మద్దతు ఉందని ప్రస్తావిస్తున్నారనే వార్తలు ఉద్యోగుల్లో అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని అంటున్నారు. గత రెండేళ్లుగా వర్సిటీలో అభివృద్ధి కంటే అంతర్గత విభేదాలే ఎక్కువగా కనిపిస్తున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎగ్జామినేషన్ విభాగంలో సిబ్బంది ఎంపిక, బదిలీల విషయంలో వివాదాలు తలెత్తుతున్నాయి. కొందరినే ఆ విభాగంలో కొనసాగించాలనే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అకౌంట్స్, ఎగ్జామినేషన్ వంటి కీలక విభాగాల్లో సంవత్సరాలుగా పనిచేస్తున్న కొందరిని మాత్రం అలాగే కొనసాగిస్తూ, ప్రశ్నించే వారిని ఇతర విభాగాలకు బదిలీ చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ఉద్యోగుల్లో అసంతృప్తి, అనిశ్చితి పెరుగుతోందని సమాచారం. ఎస్వీయూలో పరిపాలన విధానంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అధికారుల వ్యవహారశైలి కారణంగా అభివృద్ధి పనులు ప్రభావితమవుతున్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో వర్సిటీ పాలన గాడి తప్పిందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని వర్గాల ప్రకారం, అధికార పార్టీ అనుచరుల సలహాల మేరకు నిర్ణయాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరింత అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని ఉద్యోగులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రపంచంలో మనం ఉంటాం...

# మనలో...ప్రపంచం వండదు!

**-సత్యాన్వేషణతోనే జీవితం సాఫల్యం -యోగిని చంద్రకాళి ప్రసాద మాతాజీ**



ఆధ్యాత్మిక సభలో మాట్లాడుతున్న యోగిని మాతాజీ- సభకు హాజరైన భక్తులు

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ప్రపంచంలో మనం ఉంటాము. మనలో ప్రపంచం ఉండదనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని నంబూరు కాళీవనాశ్రమాధిపతులు యోగిని చంద్రకాళీ ప్రసాద మాతాజీ అన్నారు. శ ుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం త్రినేత్ర వైద్యాలయం భక్తకన్నప్ప కంటి అసుపత్రి వార్షికోత్సవం సందర్భంగా ఆధ్యాత్మిక వేదికపై ఉత్తరాదికారి సంపూర్ణానందగిరి స్వామి అధ్యక్షత వహించారు. ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ సత్యం ఎప్పుడూ గెలుస్తుందన్నారు. నేడు సమాజంలో ఆందోళనలు చోటు చేసుకున్నాయి. కారణం భగవన్నామశరణం లేకపోవటమే అన్నారు. మోసాలు,అన్యాయాలు రాజ్యమేలు తున్నాయన్నారు. ఇదంతా ఆధ్యాత్మిక చింతన కొరవడటమే. సొంత నిర్ణయాలతో జీవిత రహస్యాన్ని తెలుసుకోలేక కష్టాలు కన్నీళ్లు దిగమింగు తున్నామన్నారు. ఈ మాయ నుంచి బయట పడాలని విద్యా స్వరూపా నందగిరి స్వామి పిలుపు నిచ్చారు. సభాధ్యక్షులు సంపూర్ణానందగిరి స్వామి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేయాలన్నారు. నేడు కుటుంబాల్లో ఓర్పు,సహనం కొరవడి కుటుంబాల్లో కలహాలు,అశాంతి చోటు చేసుకుంటుంది. సమాజంలో చోటు చేసుకుంటున్న ఉప ద్రవాలను తట్టుకునేందుకు ఆధ్యాత్మిక ప్రసంగాలు ఎంతో దోహద పడుతున్నాయి. సాధువుల ప్రసంగాలతో జీవితంలో మార్పు వస్తుందని వివరించారు. మహాత్ముల ప్రవచనాలు, భగవద్గీత నాలుగువేదాల పఠనం వల్లనే సాధ్యం అని సంపూర్ణానందగిరి స్వామి వివరించారు.

**బ్రహ్మతత్వం తెలుసుకోవాలి:**

మనిషి బ్రహ్మతత్వంను తెలుసుకొని మసలు కోవాలని శుక్రవారం జరిగిన ఆధ్మాత్మిక చింతన సభలో యోగిని చంద్రకాళిమాతజీ మాట్లాడుతూ బ్రహ్మతత్వం ఇంద్రియాలకు గోచరించదు. మనం సాధనతో ఏదైనా సాదించ కోవచ్చునన్నారు. తనలో తాను చూసుకోగలగాలన్నారు. ఎవరైతే తనను తాను తెలుసుకోగలినపుడు విజయం తధ్యమన్నారు. నేడు మనం సంపాదనలో పడి జీవిత రహాస్యాన్ని తెలుసుకోలేక పోతున్నామన్నారు. సంపారం అనే సాగరంలో మునిగి తేలుతూ బాదలను కొని తెచ్చుకుంటున్నామన్నారు. ఉమ్మడి కుటుంబాలు సమాజానికి ఎంతో ముఖ్యమని అయితే ఉమ్మడి కుటుంబాల్లో సఖ్యత కొరవడుతుందన్నారు. మనసులు కలవకుంటే కలతలు కలహాలు చోటు చేసుకుంటాయన్నారు. మనసులు కలవకుంటే ఆపదలకు ఆలయంగా మారుతుందన్నారు. మన ఆలోచనలు సత్యం,అసత్యం నిర్ధారించుకోవాలని యోగిని పిలుపు నిచ్చారు. కాబట్టి మనం నిత్యం గురుబోధనలను విని, ఆచరించాలని, ఏదో గురువుల సభలకు వచ్చాం, వారు ఏదో చెప్పారు అని కాకుండా, విన్నది ఆచరించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో కొక్కరచేడు శ్రీ శంకరానందగిరి గురుసేవాశ్రమాధిపతులు గురుచరణానందగిరి స్వామిని తదితరులు పాల్గొని ప్రసంగించారు. శుక్రవారం నాటి సమావేశాలకు పివిఆర్ గ్రూప్ డైరెక్టర్లు జనార్ధన్‌రావు జె.పవార్, రాజారాం వి.పవార్‌లు హాజరయ్యారు.

## తిరుమల ఆలయంలో

# రాతి స్తంభాలు, రాతి పైకప్పుల పటిష్టం

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: సహజశిలా సంపదను పరిరక్షించడంలో తిరుమల ఆలయంలోపల మండపాలను పూర్తిస్థాయిలో పటిష్టం చేసేందుకు టిటిడి అధికారులు ఆలోచన మొదలు పెట్టారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక దృష్టి సారించారు. ఆలయంలోపల ఉన్న పురాతన మండపాల్లోని రాతి స్తంభాలు, రాతి పైకప్పును శుభ్రపరచడంతో పాటు పగుళ్లను శాస్త్రీయపద్ధతుల్లో సరిచేసి సంరక్షి ంచేందుకు పూణేకు చెందిన ఓ సంస్థ ముందుకు వచ్చింది. పూర్తిగా విరాళం రూపంలో ఈ పనులు చేపట్టేందుకు ఆ ట్రస్టు సిద్ధమైంది. ఇటీవల ఈ పనులకు బోర్డు కూడా ఆమోదం తెలిపింది. ఆలయంలోని రంగనాయక మండపం, కల్యాణోత్సవ మండపం, పాత పరకామణి మండపాల్లో పురాతన రాతి స్తంభాలు, రాతి ఉపరితలం, ఇతర రాతి నిర్మాణాలను కొన్ని రకాల రసాయనాలతో శుభ్రపరచడంతో పాటు పగుళ్లను అరికట్టి సంరక్షి ంచే లా పూణేకు చెందిన లార్డ్ వేంకటేశ్వర ఛారిటబుల్ , రిలీజియస్ ట్రస్టు(ఎల్వీసీఆర్టీ) ముందుకొచ్చింది. మండపాల పునరుద్దరణ దిశగా చర్యలతోబాటు ఇందుకయ్యే వ్యయం మొత్తం ఆ ట్రస్టు భరిస్తుంది. ఈ ట్రస్టు ప్రస్తుతం అలిపిరి పాదాల మండపాన్ని శాస్రీయ పద్ధతిలో పునర్నిర్మాణ పనులు మొదలుపెట్టారు. రంగనాయక మండపంలోని నాలుగు స్తంభాలను ఇప్పటికే ప్రయోగాత్మకంగా పైలెట్ బేసిస్ శుద్ధి చేయడంతో వాటి రూపం అద్భుతంగా మారిందని భక్తులు చెబుతున్నారు. ఈ ఫలితాలు చూసిన తరువాత ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం లభించింది. ప్రత్యేక రసాయనాలతో స్తంభాల పై పేరుకుపోయిన జిడ్డు, నల్లటి మరకలను తొలగిస్తారు. ఆధునిక సిమెంట్ వాడకాన్ని పక్కన పెట్టి.. సంప్రదాయ పద్ధతిలో సున్నపు గారతో పగుళ్లకు మరమ్మతులు

## గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన

- ఎన్నికలు జరిగేదాకా వారే.. మాజీలైన సర్పంచులు !!

కుప్పం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

పంచాయతీరాజ్ శాఖలో కీలకమైన గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ చిత్తూరు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీ కాలం ఏప్రిల్ 2కు ముగియడంతో శుక్రవారం నుంచి పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు నియమితులయ్యారు. పంచాయతీలకు ప్రత్యేకాధికారులుగా గెజిటెడ్ అధికారులు అయిన తహాశీల్దార్లు, ఎంపిడిఒలు, డిప్యూటీ ఎంపిడిఒలు, పశుసంవర్ధక శాఖ, విద్యాశాఖ, ఉద్యానవన శాఖ, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులను పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా జిల్లా కలెక్టర్ నియమించారు.

**ఎన్నికలు జరిగే దాకా వారే :**

గ్రామ పంచాయతీలకు ఎన్నికలను నిర్వహించేదాకా ప్రత్యేక అధికారులే పంచాయతీల అభివృద్ధి కార్యకలాపాలను పర్యవేక్షించనున్నారు. ఒక్కో అధికారికి రెండు, మూడు పంచాయతీల బాధ్యతలు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఆయా పంచాయతీల కార్యదర్శులను ప్రత్యేకాధికారులు సమన్వయం చేసుకుని పంచాయతీల అభివృద్ధికి చర్యలు చేపట్టడంతో పాటు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ నిధులు డ్రా చేసేందుకు సైతం ప్రత్యేకాధికారులకే చెక్ పవర్ ఉంటుంది. కాగా ఐదేళ్ల పాటు పదవుల్లో కొనసాగిన సర్పంచులు తాజా మాజీలు అయ్యారు. 2021లో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సిఎం చంద్రబాబునాయుడు స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించిన విషయం విదితమే. కాగా అప్పట్లో జరిగిన ఎన్నికల్లో అప్పటి అధికార పార్టీ అయిన వైకాపా తరపున సర ్పంచులు అధిక సంఖ్యలో ఎన్నిక కాగా ఇప్పుడు వారు తాజా మాజీ సర్పంచులు అయ్యారు.

## పంచాయతీల స్పెషలాఫీసర్లు వీరే !!

కుప్పం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

కుప్పం మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తపల్లి, నూలుకుంట పంచాయతీలకు తహశీల్దార్ చిట్టిబాబు, దేవరాజపురం, కంగుంది,మహ్మద్‌పురంలకు ఎంపిడిఒ వెంకటేశ్వర్లు ప్రత్యేకాధికారులుగా నియమితులయ్యారు. గుడ్లనాయనపల్లి, జరుగు, కెడిపల్లి పంచాయతీలకు డిప్యూటీ ఎంపిడిఒ, చెక్కునత్తం, పైపాళ్యం, వానగుట్టపల్లికి వ్యవసాయ అధికారి ఫయాజ్,కొటాలూరు, పిబి నత్తం, అడవిబూదుగూరుకు ఎంఇఒ 1 కుమారి, గరిగచీనేపల్లి, మిట్టపల్లికి ఎంఇఒ 2 రాజారా ం, చందం, దాసేగానూరు, వెందుగంపల్లికి పట్టుశాఖ అధికారి, బిడి చేన్లు,నాయనూరుకు పశువైద్యాధికారి కోదండరామయ్య, మల్లానూరు, మోట్లచేను, సదుమూరుకు పశువైద్యాధికారి రవిశంకర్, మంకలదొడ్డి,వసనాడుకు పశువైద్యాధికారి ప్రశాంతి, నడిమూరుకు సిపిడిఒ చంద్రకళ, గోనుగూరు, ఉర్ల ఓబనపల్లికి ఉద్యానవన అధికారి డింపుప్రియ నియమితులయ్యారు.

## దర్గాగా భూమి ఆక్రమణ యత్నం !!

- రెవెన్యూ సిబ్బందిపై దురుసు ప్రవర్తన

వి.కోట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



దర్గాగా భూమి కబ్జాకు యత్నించిన అధికార పార్టీకి చెందిన ఓ కార్యకర్త దాన్ని ప్రశ్నించిన రెవెన్యూ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించాడు. ఈసంఘటన శుక్రవారం జవునిపల్లి పంచాయతీ మిట్టబండ కాలనీలో చోటు చేసుకుంది. మిట్టబండ కాలనీలో ఉన్న నూర్పిడి బండపై మట్టి తరలించి ఆక్రమించేందుకు స్థానిక అధికార పార్టీ కార్యకర్త ప్రయత్నించాడు. దీంతో స్థానికులు తహశీల్దార్‌కు సమాచారం అందించారు. తహశీల్దార్ స్పందించి వీఆర్వోను, సిబ్బందిని ఆక్రమణ అడ్డుకోవాలని ఆదేశించారు. దీంతో సంఘటనా స్థలికి చేరుకున్న వీఆర్ ్వ, వీఆర్ఎ పట్ల అధికార పార్టీ కార్యకర్త అడ్డుకున్నాడు. నా ఇష్టం అడిగేందుకు మీరెవరు నాకు నాయకులు తెలుసంటూ బెదిరించాడు. భూమి ఆక్రమణకు పాల్పడిన అతనిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కొండూరులో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాట్లు

పెనగలూరు ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం మండల పరిధిలోని కొండూరు హరిజనవాడ గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 3, 2026న స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరగనుండగా, భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయబడింది. ఈ మహోత్సవాల సందర్భంగా కొండూరు అజయ్ రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం విశేషంగా నిలిచింది. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రాకపోకలకు తగిన సౌకర్యాలు కల్పిస్తూ నిర్వాహకులు చర్యలు చేపట్టారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందాలని కోరారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారికి విశేష పూజలు.

చిట్వేలి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



స్థానిక పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. సుగంధ పరిమళభరిత పుష్పాలతో,పట్టు వస్త్రాలతో అమ్మవారి రూపాన్ని శోభాయ మానంగా అర్చకులు ముస్తాబుచేసి అలంకరించారు. ధూప, దీప, నైవేద్యాలను సమర్పించారు. మహిళలచే సామూహిక కుంకు మార్చన చేపట్టారు. శ్రీ భద్రకాళిని నమోస్తుతే అంటూ అమ్మవారి రూపాన్ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. ఆలయ పెద్దలు భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు వితరణ చేపట్టారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే.. భారీగా పాల్గొన్న క్రైస్తవ భక్తులు

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



రైల్వేకోడూరు పట్టణంలోని ఎస్‌ఏఎల్‌సి చర్చి నందు పాస్టర్ ఇమ్మానియేల్ బాబు ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఇమ్మానుయేల్ బాబు ప్రసంగిస్తూ ఏసుప్రభువు సిలువ,మరణం అనే ఏడు వాక్యాల గురించి క్షుణ్ణంగా భక్తులకు వివరించారు. గత కొన్ని వారాలుగా ఉపవాస ప్రార్థనల అనంతరం గొప్ప శుక్రవారం రోజున దేవుని వాక్యాలను, ప్రసంగాలను వందలాది మంది భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ పి భాను, వైస్ ఛైర్మన్ కిషోర్, సెక్రటరీ ప్రకాష్ రాజ్ కుమార్, ట్రెజరర్ డేవిడ్ భాస్కర్, మెంబర్లు మిల్టన్ జై కుమార్, తిప్పన సల్మాన్, సుధాకర్, టీ పుష్ప రాజ్, ప్రదీప్ తో పాటు భక్తులు పాల్గొని అనంతరం మూడు గంటలకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు

## 11నుంచి బిసి ధర్మదీక్ష పేరుతో ఆమరణనిరాహారదీక్ష

చిత్తూరురూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:




బిసిల హక్కుల సాధన రోసం బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఏప్రిల్ 11 నుంచి బిసి ధర్మదీక్ష పేరుతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు పూతలపట్టు నియోజకవర్గ యూత్ కన్వీనర్ ప్రకాష్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం ఆయన ప్రెస్‌క్లబ్‌నందు మాట్లాడుతూ బిసి సింహగర్జన డిమాండ్లపై ప్రభుత్వ స్పందించకపోవడంతో మంగళగిరిలోని పూలే మండల్ భవన్ వేదికగా దీక్ష చేపట్టనున్నారన్నారు. బిసి రక్షణ చట్టం, 44శాతం రిజర్వేషన్లు, కులగణన, కార్పొరేషన్లకు నిధులు వంటి డిమాండ్ల సాధన కోసం పోరాటం చేయనున్నారనీ, అలాగే ఏప్రిల్ 6వ తేది సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో బిసివై పార్టీ నాయకులు, కార్యకర్తలు రిలే ఆమరణ నిరాహారదీక్ష చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పూతలపట్టు నియజకవర్గ కన్వీనర్‌తో పాటు కుమార్, శోభన్, ప్రవీణ్, రవవి, తేజ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ఇక శాశ్వత ప్రజారాజధాని

- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్

చిత్తూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



రాష్ట్ర రాజధానిగా అమరావతి ఒక శాశ్వత రాజధానిగా ఎప్పటికి వుంటుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్ పేర్కొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని పార్టీలు అమరావతి చట్టబద్ధత బిల్లుకు మద్దతు ఇస్తే రాష్ట్ర ప్రజల ఓట్లు వేయించుకొనిన వైకాపా ఎంపిలు మాత్రం వ్యతిరేకించడం, వాక్‌అవుట్ చేయడం దుర్మార్గమన్నారు. శాసనసభలో తీర్మానం కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంకు వైకాపా ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం అత్యంత బాధ్యతారాహిత్యమని, జగన్మోహనరెడ్డి రాజధాని అమరావతిని అడ్డుకోవడానికి మొదటినుంచి కుట్రలు పన్నుతున్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మోహన్‌రాజ్, ధరణీ ప్రకాష్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సంసిద్ధం కావాలి

రామకుప్పం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



రానున్న స్థానిక ఎన్నికలకు నేతలు, కార్యకర్తలు ఇప్పటినుంచి సంసిద్ధం కావాలని టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సుబ్రమణ్య స్వామి ఆలయం వద్ద పంచాయతీ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు వివరించాలన్నారు. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపాలన్నారు. ప్రత్యేకంగా పి4 ద్వారా బంగారు కుటుంబం ఎంపిక చేసి ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేసిన కార్యకర్తలకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి రామరాజు నాయక్, మాజీ సర్పంచులు సీతాపతి, రామకృష్ణప్ప, క్లస్టర్ ఇంచార్జ్ రవిరెడ్డి, నేతలు గంట్లరెడ్డి, టీవీ రవి, విజయరెడ్డి, అవినాష్, బాలరాజు,సుబ్రి, నియాజ్,ఆదిల్, అల్లి శీన, కోదండరెడ్డి,కేశవరెడ్డి, సురేష్, మంజునాథ్, చలపతి, శ్రీరాములు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రజల కలల గన్న రాజధాని అమరావతి

పూతలపట్టు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం ముజ్జు వాణి ఓటుతో బిల్లుకు రాజ్యసభ ఆమోదం నిన్న లోకసభ రాజ్యసభలో అమరావతి బిల్లు ఆమోదం పార్లమెంట్ ఆమోదంతో రాష్ట్రపతి వద్దకు వెళ్ళనున్న బిల్లు రాష్ట్రపతి సంతకం తర్వాత ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలో పూతలపట్టు మండల టిడిపి సీనియర్ నాయకులు గుంటూరు మురళి హర్షం వ్యక్తం చేశారు. చారిత్రాత్మక విజయమని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని యువత ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రపంచ దేశాలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వైపు చూసే విధంగా నిర్మిస్తున్నారన్నారు.

## జాతీయ స్థాయి అవార్డుకు కుప్పం ఎంపిక

కుప్పం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అందజేసే జాతీయ స్థాయి అవార్డుకు కుప్పం మండల బ్లాక్ ఎంపికైంది. ఈనెల 24వతేది దేశ రాజధాని న్యూ ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును అందించనున్నారు. నానాజీ దేశ్‌ముఖ్ అవార్డును కుప్పం మండల బ్లాక్‌కు ప్రదానం చేస్తారు. జాతీయ స్థాయిలో కుప్పం బ్లాక్ మూడో ర్యాంకును సాధించింది. కాగా ఇటీవలే న్యూఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం మండలంలోని నాయనూరు గ్రామంలో పర్యటించింది. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు కల్పించిన మౌలిక వసతులు, పథకాల పంపిణీ తదితరాలను పరిశీలించింది. ఈ బృందం కుప్పం బ్లాక్‌కు పురస్కారం అందించేందుకు సిఫార్సు చేయడంతో జాతీయ స్థాయిలో మరోమారు కుప్పం పేరు నిలవనుంది.

## రేపటినుంచి శ్రీ పెద్దపల్లి గంగమ్మ జాతర

కుప్పం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



స్థానిక కొత్తపేటలో వెలసిన శ్రీ ప్రసన్న పెద ్దపల్లి గంగమ్మ అమ్మవారి జాతర ఈనెల 5వతేది నుంచి 19వతేది వరకు జరుగుతుందని ఆలయ ధర్మకర్త శివకుమార్, కార్యదర్శి వెంకటేశులు తెలిపారు. 5వతేది జాతరకు అంకుర్పాణం, 11న అమ్మవారి కళ్యాణోత్సవం, 12న రథోత్సవం, 18న అమ ్మవారి అగ్నిగుండ ప్రవేశం, పచ్చిగెరిగ ఊరేగింపు, పుష్పపల్లకి ఊరేగింపు, బాణవేడుకలు జరుగుతాయన్నారు. 19న అమ్మవారికి పొంగళ్ల సమర్పణతో జాతర ముగుస్తుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై జాతరను జయప్రదం చేయాలని కోరారు.

## పారిశుద్ధ్య పనులకై దరఖాస్తులు

రామకుప ్పం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

స్థ ానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పారిశుద్ధ్య పనులు చేపట్ ్టెందుకు ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రజనీకుమార్ కోరారు. కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ అధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల ఎంపిక జరుగుతుందన్నారు. వివరాలకు 7093495686నెంబరును సంప్రదించాలని కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## శాశ్వత ప్రజా రాజధానిగా అమరావతి గౌనివారి

శాంతిపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



జగన్ ఐదేళ్ల పాలనలో అంధకారంలో పడిన అమరావతి భవిష్యత్ ఇప్పుడు శాశ్వత రాజధానిగా రూపుదిద్దుకునేందుకు మార్గం సుగ్నమ అయిందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఒక రాష్ట్ర రాజధానికి పార్లమెంట్ నేరుగా చట్టబద్ధత కల్పించడం భారత చరిత్రలోనే అరుదైన ఘట్టం అన్నారు. ఇకపై పాలకులెవరు వచ్చినా అమరావతి అస్తిత్వాన్ని కదిలించలేరన్న భరోసా ఈ బిల్లుతో లభించింది అని చెప్పారు.దేశంలోని 40 పార్టీలు మద్దతు పలికిన అమరావతి అభివృద్ధికి.. వైసీపీ అడుగడుగునా అడ్డుపడుతున్నార న్నారు.అమరావతి రాజధానిగా అభివృద్ధి చెందడం ఇష్టం లేని వైసీపీ ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేయడం దుర్మార్గం అన్నారు.26 జిల్లాల అభివృద్ధికి ఆదాయ వనరు మన అమరావతి, 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాల కల్పవల్లి అమరావతి, 16 వేల పంచాయతీల సంక్షేమానికి నిక్షేపం మన ప్రజా రాజధాని అన్నారు.1600 రోజులకు పైగా రైతులు చేసిన పోరాటం వారి కుట్రలకి నిలువుటద్దం అన్నారు.గత ఐదు సంవత్సా రాల్లో పాలన చేతకాకపోవడం వల్లే రైతులు స్వచ్ఛంచంగా ఇచ్చిన 34 వేల ఎకరాల భూమిని సద్వినియోగం చేసుకోలేక రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారన్నారు.

## వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా మురళి

శాంతిపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీలో కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలానికి చెందిన వి జె.మురళి మోహన్‌రెడ్డికి కార్యదర్శిగా నియమించినట్లు కుప్పం పార్టీ ఇంచార్జి, ఎమ్మెల్సీ కే ఆర్ జె భరత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగతానికి చేసిన తన సేవలను గుర్తించి తనకు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## గణనాధుని దర్శించుకున్న ఒరిస్సా హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

ఒరిస్సా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధాకృష్ణ పట్నాయక్ శు క్రవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు,అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవి,, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాక గోశాలకు 200 బస్తాల ధాణా విరాళం

కాణిపాకం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



కాణిపాకవ శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం గోశాలకు ఓ భకు ్తడు సుమారు రెండు లక్షల రూపాయల విలువగల 200 బస్తాల దాణాను శుక్రవారం విరాళంగా అందజేశారు. చెన్నైకు చెందిన శ్రీరంగం మిల్క్ ప్రొడక్ట్ ప్రయివేట్ లిమిటెడ్ అధినేత శ్రీనివాసులు నాయుడు అనే భక్తుడు కాణిపాకం గోశాలకు 200 బస్తాల దాణాను విరాళంగా అందజేశారు. ఈదాణాను ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడుకు అందజేశారు.దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో గోశాల ఏఈఓ ధనుంజయ, సూపరెండెంట్ వాసు తదితరులు పాల్ొ ్గన్నారు.

## సూర్య చంద్రప్రభ వాహనాలపై ఊరేగిన కోదండరాముడు

తవణంపల్లె, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



మండలంలోని అరగొండ శ్రీకోదండరామ స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీసీతా లక్ష్మణ సమేతుడైన కోదండరాముడు సూర్య, చంద్రప్రభ వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానంలో గత నెల 27 నుండి జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి ఉదయం సూర్యప్రభవాహన సేవ, రాత్రి చంద్రప్రభ వాహనసేవ కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం జరిగిన సూర్యప్రభ వాహన సేవ కార్యక్రమానికి గాజులపల్లెకు చెందిన ఆనందనాయుడు కుమారులు, రాత్రి జరిగిన చంద్రప్రభ వాహనసేవ కార్యక్రమానికి ఆలయ ధర్యకర్త డాక్టర్ ప్రతాప్. సి.రెడ్డి కుటుంబీకులు ఉభయదారులుగా వ్యవహరించి వరుస ఉభయం తీసుకు వచ్చారు. ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, అలంకరించి ప్రత్యేకపూజలు చేసి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం అలంకిరించిన స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను రథంపై వుంచి సూర్య, చంద్రప్రభ వాహనాలపై వుంచి మరో మారు ప్రత్యే ుపూజలు నిర్వహించిన అనంతరం అరగొండ గ్రామ పురవీధుల గుండా ప్రత్యేక బాణా సంచా, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు.ఈసందర్భంగా భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులుతీర్చుకున్నారు.ఈకార్యక్రమంలోఆలయ అర్చకులు అరగొండ పరిసర గ్రామస్థులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన అసిస్టెంట్ కలెక్టరు

చిత్తూరురూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



చిత్తూరుపట్టణం, గంగినేని చెరువు వద్ద మనం పౌండేషన్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన చలివేంద్రంను చిత్తూరు అసిస్టెంట్ కలెక్టరు నరేంద్రపడాల్ శుక్రవారం ప్రారంభించారు. వేసవి తీవ్రత అధికంగా వుండడంతో పాదా చారులు, ప్రయాణీకులకు ఈ చలి వేంద్రం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. అనం తరం ప్రయాణీకులు, పిల్లలకు ఫ్రూట్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండే షన్ సభ్యులు యుగంధర్, జీవన్, ఢిల్లీ గణేష్, రెడ్డిమస్తాన్, హరి, వర్ష దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## వరుస సెలవులతో కాణిపాకంలో పోటెత్తిన భక్తుల రద్దీ

కాణిపాకం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిది ్ధ వినాయక స్వామి ఆలయం



శుక్రవారం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు శుక్ర, శని,ఆదివారాలు వరుస సెలవు రోజు కావడంతో ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు.ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం భారీగా తరలి రావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో స్వామి దర్శనం కోసం ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిసి ్థతి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు కూడా క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల సమయం వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

## పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌లే కీలకం

–చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

రామచంద్రాపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌లే కీలకమని వైసిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం సి.రామాపురంలో మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం రెడ్డి దంపతులను, మాజీ వార్డు సభ్యులను ఎంపిపి ఏవి బ్రహ్మానందరెడ్డితో కలసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాపురం అభివృద్ధిలో మాజీ సర్పంచ్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. గత 5 సంవత్సరాలలో అనేక అభివృద్ధి పనులు చేసి ప్రజల ఆధరాభిమానాలను పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో నడవలూరు మాజీ సర్పంచ్ గణపతి రెడ్డి, వైసిపి నాయకులు పవన్‌కుమార్ రెడ్డి, దామోదర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, వెంకట రెడ్డి, నిరంజన్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, సెంథిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాగంణ ఎంపికలో సెవెన్ హిల్స్ విద్యార్ధుల ప్రతిభ

రామచంద్రాపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు తెలిపారు. కళాశాలలో కెరీర్ గైడెన్స్, ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ సెల్ ఆధ్వర్యంలో బెంగుళూరుకు చెందిన లైనిక్స్ సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ విజయ్‌కుమార్ ప్రాగంణ ఎంపికలను నిర్వహించారు. ఇందులో ఫైనల్ ఇయ్యర్ చదువుతున్న బి ఫార్మశీ, ఫార్మా డి విద్యార్థులు 65 మందిని ఎంపిక చేశారని అన్నారు. గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ విభాగాలలో వ్రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.2.50 లక్షలు వేతనంగా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటీవ్ సతీష్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, పరీక్షల నియంత్రణ అధికారి సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతే మన రాజధాని...

బైక్ ర్యాలీతో తెలుగు తమ్ముళ్లు

సత్యవేడు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ రాజ్యసభలో బిల్లు పాసైన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని సత్యవేడు నియోజకవర్గంలోని పిచ్చాటూరు, నాగలాపురం తెలుగు తమ్ముళ్ళ సంబరాలతో పండుగ వాతావరణం నెలకొంది. సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగలాపురంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి బైక్ ర్యాలీలో పాల్గొని స్థానిక సాయిబాబా దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం పిచ్చాటూరులో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పురవీధుల్లో బాణసంచాలు పేలుస్తూ ఏర్పాటు చేసిన భారీ బైక్ ర్యాలీలో శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతికి చట్టబద్ధత లభించడం ఆంధ్రుల విజయమని, ఇది ప్రజా రాజధాని పునర్నిర్మాణానికి వేసిన బలమైన పునాది అని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘంచే బట్టల పంపిణీ

యర్రావారిపాలెం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



యర్రావారిపాలెం మండలం నెరబైలు ఎస్టీ కాలనీలో యానాదులకు బట్టలు సహకారం అందించడం పూర్వజన్మ సుకృతం అని గండబోయనపల్లి శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో యర్రావారిపాలెం మండలం నెరబైలు గిరిజన కాలనీలో బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పులి సత్యనారాయణరెడ్డికి, అమర్నాథరెడ్డికి, రామిరెడ్డికి, తాతిరెడ్డికి, ఏ.పి.జి.వై. ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులను గిరిజనులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు తమవంతు సేవా కార్యక్రమాలు చేయడం సహకారం అందించడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఏ.పి.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జానం గంగిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సభ్యులు అమర్నాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తాతిరెడ్డి గిరిజన యానాది నాయకులు ఆదినారాయణ, తిరుమలశెట్టి రమణ, గిరిజన నాయకుడు పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ప్రముఖులు





తిరుమల,ఏప్రిల్ 3ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ దర్శనం చేసుకున్నారు. ఆలయంలోపల వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

## అమరావతి రాజధానికి మద్దతుగా బైక్ ర్యాలీ

కేవీబీ పురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



మండలకేంద్రమైన కేవీబీ పురంలో శుక్రవారం టీడీపీ పార్టీ కార్యాలయం నుంచి రాష్ట్ర బీసీసెల్ నాయకుడు మొగిలి మునస్వామియాదవ్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రాజధానికి అమరావతి రాజధానిగా పార్లమెంట్ ఉభయ సభలో రాజముద్ర పడడంతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మునస్వామి యాదవ్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేశారని, మూడు రాజధానులు అని చెప్పి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ఖజానాను ఊడ్చేశారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధోగతి పాలు చేశారని, జగన్ పాలనపై దుమ్మెత్తి పోశారు. ఆంధ్ర రాష్ట్రాన్ని సర్వతో ముఖాభివృద్ధిగా స్వర్ణాంధ్రంగా తయారు చేయాలంటే అది ఒక మన చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్,లోకేష్ కూటమి నాయకులకే సాధ్యమని తెలిపారు. అనంతరం తెలుగుదేశం కార్యకర్తలతో ఆంధ్ర రాష్ట్ర రాజధాని కళ్యావతి అంటూ నినాదాలు చేస్తూ ఆనందోత్సాహలతో పార్టీ కార్యాలయం నుంచి మండల కేంద్రం, పట్టణ నడిబొడ్డు సాయిబాబా గుడి వరకు జాతీయజెండాలు కట్టుకుని జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే కేవీబీ పురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామాంజులనాయుడు ఆధ్వర్యంలో సాయంత్రం ప్రతి ఇంటి వద్ద దీపాలు వెలిగించి ఆనందదాయకమైన రోజుగా జరుపుకోవాలని నీరాజనాలు పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, కృష్ణయ్య, మునిరాజ, బాల, తిరుపతి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ డిమాండ్లపై ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధంకండి

- బీసీవై నాయకుడు రమణయ్య పిలుపు

కేవీబీ పురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



బీసీ డిమాండ్లపై బీసీవై బీసీ ధర్మ ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధం కావాలని బీసీవై నాయకుడు వంకాయల రమణయ్య మండల ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని మారప్పరెడ్డి కండ్రిగ, శ్రీనివాసపురం గ్రామాల్లో శుక్రవారం రాష్ట్ర జిల్లా బీసీవై నాయకులచే గ్రామ నాయకుడు నాగలాపురం రాజా అధ్యక్షతన బీసీ ధర్మదీక్షపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ, దోనేల ప్రేమయాదవ్‌లు మాట్లాడుతూ ఓబీసీ నాయకులు వాళ్ళకు జెండాలు మోస్తూ జిందాబాద్‌లు కొడుతూ అధికారం మనమే ఇచ్చి చేతుల్లో దోపిడీకి దాదులకు గుర్రై బానిసలుగా మారి హక్కులు సాధించుకోలేక అన్నగారి పోతున్నా మన్నారు. అలాంటి బీసీల రక్షణ చట్టం అమలు రాజధాని ప్రాంతంలో బీసీలకు వెయ్యి ఎకరాల భూమి కేటాయింపు బీసీ కులాల కార్పొరేషన్లకు నిధులు సమగ్ర కుల గణన విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థలు సభల్లో బీసీలకు 44 శాతం దేశంలో ఇలాంటి బీసీ డిమాండ్ల అని డిమాండ్ చేశారు. బీసీవై పార్టీ అధినేత ఈ నెల 11వ తేదీ ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమవుతున్న తరుణంలో మనమందరం బీసీ డిమాండ్లు, మన హక్కులను అడుక్కోవడం కాదు సాధించుకుందామని, అందుకు బీసీ హక్కుల సాధనకు సాధించుకునేందుకు అందరం ఆమరణ దినోత్సవ కార్యక్రమానికి ఐక్యతతో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మారపరెడ్డి కండ్రిగలో జరిగిన సభలో హిమబిందు మాట్లాడుతూ మండలానికి బీసీవై నాయకత్వ సంఘం కార్యవర్గం ఏర్పాటు ఆదివారం జరుగుతుందని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, నాగలాపురం రాజా, జి.పరందామయ్య, దోనేల ప్రేమయాదవ్, కల్యాణ్‌బాబు, ఎన్.వేదాచలం, యువతి, యువకులుపాల్గొన్నారు.

## నూతన మండల అధ్యక్షులను నియమించిన అధిష్టానం

కేవీబీ పురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా నియోజకవర్గంలోని పిచ్చాటూరు మినహా 6 మండలాలకు నూతన అధ్యక్షులను నియమించినట్లు తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు పనబాక లక్ష్మి ప్రకటన విడుదల చేశారు. కేవీబీ పురం ఎం.మునస్వామి యాదవ్ మండల అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో మండల కేంద్రంలో శుక్రవారం భారీగా టపాకాయలు పేల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మునస్వామి యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరపున ప్రజలకు తనవంతు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిట్టగంగమ్మ ఆలయ నిర్మాణానికి నగదు వితరణ

చంద్రగిరి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



స్థానిక మిట్టగంగమ్మ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి భారతీ నగర్‌కు చెందిన నీరజ సోమశేఖర్ దంపతులు తమవంతుగా నగదు వితరణ చేశారు. ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి మిట్టగంగమ్మ ఆలయాన్ని దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం అమ్మవారికి నూతన ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. ఈ క్రమంలో శుక్రవారం నీరజ సోమశేఖర్ దంపతులు ఆలయానికి చేరుకుని చైర్మన్‌కు రూ.50,111/-లు నగదు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బు స్వామి దాత కుటుంబానికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## కేసీ అగ్రహారంలో రాములవారి కళ్యాణం... కమనీయం..

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 3ప్రభాతవార్త:



రైల్వే కోడూరు మండలంలోని కేసి అగ్రహారం నందు వైసిపి సీనియర్ నేత, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజరెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణం, కమనీయం రాములవారి వివాహ మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు ఈ కళ్యాణోత్సవ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన భక్తులు భారీగా పాల్గొన్నారు. రాములవారి కల్యాణోత్సవ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,ప్రముఖ కాంట్రాక్టర్ చొప్ప రమణ రెడ్డిలతోపాటు మాజీ జడ్పీటీసీ పాలెంకోట రత్నమ్మ చంద్ర, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, భరత్ కుమార్‌రెడ్డి, రమేష్, నాగేంద్ర, గోపి, బండారు మల్లి, బాలిరెడ్డిపల్లి బాబు, కొత్తపల్లి మాజీ సర్పంచ్ శైలజ, వడ్డీ అన్నపూర్ణ, బత్తల సుబ్రహ్మణ్యం, అనంతరాజుపేట షఫీ, ఆర్వి రమణ, గౌతంరెడ్డి, ఆనాల చంగల్ రెడ్డి తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం రామిరెడ్డి ధ్వజరెడ్డి అమర్నాథ్‌రెడ్డిని, చొప్ప రమణరెడ్డిని ఘనంగా సన్మానించారు.

# తిరుపతి డివిజన్

## యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకున్న భక్తులు

తిరుపతి విద్య,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



గుడ్ ఫ్రైడే సందర్భంగా తిరుపతి కే.బి ఔట్‌లోని షెకీనా చర్చిలో శుక్రవారం ఉదయం నుంచి నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో సాగాయి. మానవాళి పాప విమోచన కోసం యేసుక్రీస్తు సిలువను అంగీకరించిన ఈ దినం ప్రతి విశ్వాసికి ఆత్మపరిశీలనకు మార్గదర్శకమని పాస్టర్ అరుల్ అరసు తన సందేశంలో తెలిపారు. సిలువపై కార్చిన పవిత్ర రక్తం ద్వారా మానవుని పాపాలు శుద్ధి చేయబడతాయని వివరించారు. యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు చివరి మాటలపై నిర్వహించిన ప్రత్యేక ధ్యాన కార్యక్రమంలో ఏడుగురు వక్తలు పాల్గొని ఆ మాటల ఆధ్యాత్మిక భావాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, దయ వంటి విలువలను ఆచరిస్తేనే క్రీస్తు మార్గంలో నడవగలమని పాస్టర్ జోయల్ జెబస్టియన్ భక్తులకు సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనల్లో నిమగ్నమయ్యారు. కార్యక్రమంలో బాబు రావు, మెర్సీ, మోనిక, జెరోం, క్రిస్టోఫర్, జెర్మియా, జెస్సికా, జెన్నిఫర్, జాషువా తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రయత్నంలోనే జడ్జ్‌గా విజయం...

అనంత లా కాలేజ్‌కు గర్వకారణం

తిరుపతి విద్య,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



సాధారణ కుటుంబం నుంచి ప్రారంభమైన ప్రయాణం, కృషి, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాన్ని అధిరోహించింది. అనంత లా కాలేజ్‌లో విద్యనభ్యసించిన డాక్టర్ భీమా మోహన లక్షి ్మ జూనియర్ సివిల్ జడ్జ్‌గా ఎంపికై తన ప్రతిభను మరోసారి చాటుకున్నారు. 2021–2024 విద్యా సంవత్సరంలో అదే కళాశాలలో గోల్డ్ మెడల్ సాధించిన ఆమె, న్యాయశాస్త్రంపై అంకితభావంతో మొదటి ప్రయత్నంలోనే జడ్జ్ పదవిని సాధించడం విశేషం. ఈ విజయం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా అనంత లా కాలేజ్‌కు గర్వకారణంగా నిలిచింది. విద్యార్థినిగా ఉన్నప్పుడే కృషి, క్రమశిక్షణ, లక్ష ్యసాధనపై దృష్టి సారించిన మోహన లక్షి ్మ, ఇప్పుడు అదే మార్గంలో నడిచే విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. ఆమె విజయాన్ని పురస్కరించుకొని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సిరి కుమార్ మాట్లాడుతూ, ఆమె పట్టుదల, క్రమశిక్షణ ప్రతి విద్యార్థికి ఆదర్శం. ఈ విజయంతో మరెందరికో స్ఫూర్తి కలుగుతుంది అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల యువతకు కృషి ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చుని మోహన లక్షి ్మ నిరూపించారు. న్యాయవ్యవస్థలో ఆమె నిష్పక్షపాతంగా సేవలందిస్తూ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ ఆకాంక్షి స్తున్నారు.

## కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్‌ను కలిసిన పి.సి.రాయులు

తిరుపతి విద్య,ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



కేంద్ర రాజభాషా మంత్రిత్వ శాఖ హిందీ సలహా కమిటీ సభ్యుడిగా నియమితులైన డా. పి. సి.రాయులు, గురువారం న్యూఢిల్లీలోని అధికారిక నివాసంలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ శిఖావత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా,కమిటీ సభ్యత్వం కోసం తనను మూడేళ్ల కాలానికి నామినేట్ చేసినందుకు పిసి.రాయులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ సూచకంగా శాలువా కప్పి,తిరుమల శ్రీ బాలాజీ ప్రసాదాన్ని అందజేశారు. రాష్ట్ర సాంస్కృతిక,ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలని డా. రాయులు కోరారు. హిందీ సలహా కమిటీ సభ్యుడిగా మంత్రిత్వ శాఖ కార్యక్రమాల్లో హిందీ ప్రాచుర్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

## చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి విద్య, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శుక్రవారం ప్రారంభించారు. మున్సిపల్ కార్పొరేషన్ నాలుగు చలివేంద్రాలను ఏర్పాటు చేయగా, జేఎంసీ ట్రస్ట్ ఒక చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది. మొదటగా రామానుజ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, అనంతరం ఎంఆర్‌పల్లి సర్కిల్, నాలుగు కాళ్ల మండపం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఓరియంటల్ కాలేజీ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎండాకాలంలో భక్తులు,సామాన్య ప్రజల దాహార్తిని తీర్చేందుకు కార్పొరేషన్ ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎండాకాలం ముగిసే వరకు ఇవి కొనసాగుతాయని పేర్కొన్నారు. జేఎంసీ ట్రస్ట్ తరఫున ఇప్పటికే ఒక చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు, త్వరలో మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ, శ్రీవారి భక్తులతో పాటు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి నగరంలోని ప్రధాన కూడళ్లలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ గుడి పాలకమండలి చైర్మన్ మహేష్ యాదవ్, ఎస్‌కే బాబు, నైనార్ శ్రీనివాస్, నాగభూషణం, దొడ్డారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఈతమకుల హేమంత్ కుమార్, ఆనంద్, చింతంశెట్టి మధు, అంకాలమ్మ గుడి చైర్మన్ కొండా రాజమోహన్, హేమకుమార్, ఉదయ్, కొండా రెడ్డి, రంగారెడ్డి, సంగీతం వెంకటముని, ధరణి, మోళి, ప్రసాద్ యాదవ్, లక్ష్మణ్ రావు, కేశవ, వినోద్ రాయల్, చిన్ని, హెచ్‌డీసీ సభ్యులు మునస్వామి, గంగమ్మగుడి పాలకమండలి సభ్యులు లక్ష్మణ్ రావు, రమేష్ నాయుడు, జేకే రాయల్, జీవన్, పుట్టా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

పులిచెర్ల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



కల్లూరు బిసి కాలని క్రైస్ట్ చర్చి నందు గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ భక్తాదులు కలుసుకొని ప్రభువుని ఆరాధించారు. పాస్టర్ ధనరాజ్ మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు గురించి బైబిల్‌లో తెలియజేసినట్లుగా బోధించారు. యేసుక్రీస్తు సర్వ మానవాళిని రక్షించుట కొరకు భూలోకమునకు వచ్చారని పరలోకపు ప్రేమను పంచిపెట్టి అందరికీ రక్షణ కలుగజేసి పరలోకానికి తీసుకెళ్లటం నిమిత్తమై భూలోకములోనికి మానవ అవతారంతో వచ్చి ప్రజలందరి నిమిత్తం కల్వరి శిలువలో ప్రాణము పెట్టి రక్తం కార్చినట్లు తెలియజేస్తూ వచ్చారు. అదే విధంగా యేసుక్రీస్తు ప్రభువు శిలువలో పలికిన ఏడు మాటలను భక్తులు విన్నారు.

# అమరావతికి రాజధానిగా చట్టబద్ధత హర్షణీయం

- సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



సూళ్లూరుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఆంధ్రుల కలల రాజధానిగా అమరావతిని చట్టబద్ధం చేస్తూ తీసుకున్న నిర్ణయానికి స్వాగతం పలుకుతున్నామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూటమి పార్టీల నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని అసెంబ్లీలో తీర్మానం చేయడంలో తాను భాగస్వామి కావడం తన అదృష్టమని చెప్పారు. లోక్‌సభ, రాజ్యసభలలో ఆంధ్రుల రాజధానిగా అమరావతిని బలపరుస్తూ దేశంలోని అన్ని పార్టీలు స్వాగతించగా, కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకించడం దురదృష్టకరమని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో కూడా అమరావతిని వేశ్యల రాజధానిగా చిత్రీకరించడం మరింత దారుణమని, అంతేకాకుండా అమరావతిని అన్నివిధాలుగా విధ్వంసం చేసిన వైసీపీకి రాష్ట్ర ప్రజలు భవిష్యత్తులో కూడా తగిన బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ రాష్ట్ర బెస్త కార్పొరేషన్ ఛైర్మన్ బొమ్మన శ్రీధర్, సీనియర్ నాయకులు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఎజి కిషోర్, పూడి సెల్వం, బొమ్మన పళణి, టికె శ్రీనివాసన్, సంచి కృష్ణయ్య, కొక్కు శంకరయ్య, అలవల శ్రీనివాసులు, కూటమి పార్టీల నాయకులు తాటిపర్తి ఆదినారాయణరెడ్డి, ఉయ్యాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి భారీగా విరాళాలు

- మండల పార్టీ అధ్యక్షులు రాయి సత్యం నాయుడు

బాలాయపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: మండల కేంద్రమైన బాలాయపల్లిలో నిర్మించే మాజీ సీఎం దివంగత ఎన్టీ రామారావు విగ్రహానికి భారీగా దాతలు విరాళాలు అందిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు రాయి సత్యం నాయుడు తెలిపారు. జార్లపాడు గ్రామానికి చెందిన ముప్పాళ్ళ నాయుడు, అంబలపూడి గ్రామానికి చెందిన బుధరాజు మాధవ నాయుడు, దివంగత తాళ్లూరు రామకృష్ణ నాయుడు కుమారులు, గొట్టిపాడు గ్రామానికి చెందిన వేమూరు మాధవరెడ్డి వేల రూపాయలు, బాలాయపల్లికి చెందిన టిడిపి మాజీ మండల అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు లక్ష రూపాయలు, విరాళంగా అందించారు. మండల పార్టీ అధ్యక్షులు రాయిసత్యం నాయుడు మాట్లాడుతూ బాలాయపల్లి విగ్రహం నిర్మాణానికి దాతలు ఇంకా విరివిగా నిధులు వాళ్ళని కోరారు.

## వ్యర్థాలిస్తే సరుకులు ఇస్తాం : ఎంపీడీవో

బాలాయపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: మండలంలోని అన్ని గ్రామాలలో ఘన వ్యర్థాలను సేకరించి బదులుగా నిత్యావసర సరుకులను అందించుటకు ప్రభుత్వం వారు ఉద్దేశించిన స్వచ్ఛ రథం కార్యక్రమంలో భాగంగా రేపు నాలుగో తేదీ ఉదయం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం, బాలాయపల్లి వద్ద స్వచ్ఛ రథం ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో నారాయణ తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రత్యేక అధికారుల నియామకం : ఎంపీడీవో

వెంకటగిరి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ నియమించినట్లు ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి తెలిపారు. ఈనెల రెండో తేదీతో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు వివరించారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగనున్నాయి.

## గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్ధనలు

పెళ్లకూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : మండలంలో ఉన్న పలు క్రైస్తవ ఆలయాల్లో శుక్రవారం నాడు క్రైస్తవ సోదరులకు అత్యంత పవిత్రమైన గుడ్ ఫ్రైడే ఉపవాస ప్రార్ధనలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఏసుప్రభువు ప్రపంచ మానవాళి పాపాల విముక్తి కోసం తన ప్రాణాలను శిలువపై అర్పించిన త్యాగానికి చిహ్నంగా ఈ గుడ్ ఫ్రైడేను జరుపుకుంటారు. గుడ్ ఫ్రైడే రోజు క్రైస్తవులైన ప్రతి ఒక్కరూ ఉపవాసం ఉంటూ ఏసుక్రీస్తు శిలువపై చెప్పిన ఏడు మాటలను స్మరించుకుంటూ ప్రార్ధనలు చేసుకోవడం ఆనావాయితీ. బాధ, త్యాగం, క్షమా గుణానికి ప్రతీకగా ఈ గుడ్ ఫ్రైడేను జరుపుకుంటారు. క్రీస్తు మరణం తర్వాత మూడవ రోజున ఆదివారం (ఈస్టర్ సండే) పునరుత్థానుడు అవుతాడని క్రైస్తవుల విశ్వాసం.

## శివ కుమార్‌కు ఘన సన్మానం




పెళ్లకూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: మండలంలోని జీలపాటూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కందమూడి శివకుమార్ పదవీకాలం పూర్తయిన సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ శివకుమార్‌ను, వార్డు సభ్యులందరినీ శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శివకుమార్ పదవీకాలంలో సందర్భంగా గ్రామానికి చేసిన మంచి పనులు గురించి గుర్తుచేసుకున్నారు.

## ప్రజా రాజధాని అమరావతికి చట్ట భద్రత



తడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఐదుకోట్ల ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతికి పార్లమెంటు సాక్షి గా చట్టబద్రత లభించిందని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అమరావతి అభివృద్ధిని అడ్డుకోలేరని తడ సొసైటీ చైర్మన్ వేనాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించేలా ప్రపంచ దేశాలు అమరావతి అభివృద్ధి వైపు చూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అభివృద్ధి చేసేందుకు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేం దుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గత వైసిపి పాలనలో మూడు రాజధానుల పేరుతో అభివృద్ధి కుంటుబడిందని భూములు ఇచ్చిన రైతులను కూడా ఇబ్బందులకు గురి చేశారని దూర దృష్టితో ముఖ్యమంత్రి అమరావతికి కేంద్ర ప్రభుత్వం సహకారంతో చట్ట భద్రత కల్పించాలని సహకరించిన ప్రతి ఒక్కరికి వేనాటి శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## నాయుడుపేటలో వైసిపి నాయకులతో కీలక సమావేశం



నాయుడుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: నాయుడుపేట పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నాయకులతో సూళ్లూరుపేట మాజీ శాసన సభ్యులు, వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్‌చార్జ్ కిలివేటి సంజీవయ్య శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ తదుపరి కార్యక్రమాలు మరియు అధికార పార్టీ దౌర్జన్యాలపై నాయకులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, నాయుడుపేట టౌన్ అధ్యక్షులు కలికి మాధవ్ రెడ్డి, సూళ్లూరుపేట మండల ఎంపీపీ అనిల్ రెడ్డి, జిల్లా సెక్రటరీ కామిరెడ్డి రాజా రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు జెట్టి వేణు యాదవ్, నాయుడుపేట రూరల్ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, దొరవారిసత్రం మండల అధ్యక్షులు రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోని అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, మాజీ కౌన్సిలర్లు కూడా పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



వాకాడు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం ఏసు ప్రభు త్యాగాన్ని స్మరిస్తూ మండలంలోని అన్ని క్రైస్తవ ఆలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగానే స్థానిక సెయింట్ జేమ్స్ లూథరన్ చర్చ్‌లో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకలు, ప్రత్యేక ప్రార్ధనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘు కాపరి ప్రశాంత్ బాబు ఇలా బోధిస్తూ నేనే మార్గం.. నేనే జీవం.. అని పావుల కన్నీళ్లు తుడవడానికి ఏసు క్రీస్తు సిలువు పై రక్తం చిందించిన రోజును గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారని సంఘుకాపరి భక్తులకు వివరించారు. అలాగే క్రైస్తవ సోదరులు ఉపవాసాలు ఉండి చర్చిలో లోకక్షేమం కొరకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

## మోదలపల్లెలో యువకుడు దారుణ హత్య!



తవణంపల్లె, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: యువకుడిని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసి చెరువులో పడేసిన సంఘటన మండలంలోని దిగువమోదులపల్లెలో శుక్రవారం వెలుగుచూసింది. స్థానిక ఎస్సై డాక్టర్ నాయక్ కథనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని దిగువ మోదలపల్లెకు చెందిన రేవతి కుమారుడు లవకుమార్ (23) అనే యువకుడు అమరరాజ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఇతను ఈనెల 1న గ్రామ సమీపంలో కూర్చొని మద్యం సేవిస్తూ సాయంత్రం వేరే వ్యక్తితో కలసి మోటారు సైకిల్‌పై వెళ్ళినట్టు స్థానికులు గుర్తించారు. అయితే లవకుమార్ గ్రామ సమీపంలోని చెరువులో శవమై తేలియాడుతుండడాన్ని స్థానికులు కనుగొని పోలీసులకే సమాచార అందించారు. ఈమేరకు స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని వెలుపలికి తీయగా గుర్తు తెలియని వ్యక్తులు లవకుమార్‌ను గొంతుకోసి దారుణంగా హత్య చేసి చెరువులో పడేసినట్లు పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలాన్ని చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్‌నాయుడు, స్థానిక ఎస్సై నాయక్‌లు పరిశీలించారు. అయితే లవకుమార్‌ను ఎవరు? ఎందుకు హత్య చేశారనే విషయం దర్యాప్తులో తేలాల్సి వుంది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డాక్టర్ నాయక్ తెలిపారు.

# కోట్లు వెచ్చించి రోడ్డు... పక్కన కాలువ త్రవ్విన ఇరిగేషన్ అధికారులు

-ప్రమాదానికి నిలయంగా మారిన పెద్ద సింగమాల రోడ్డు




తొట్టంబేడు ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మండలంలోని పెద్ద సింగమాల పంచాయతీలో వైకాపా పాలనలో ఎంతో చక్కగా రోడ్డు నిర్మించారు. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. అయితే ఏ కారణాల చేతనో ఇరిగేషన్ అధికారులు పక్కనే కాలువను తవ్వారు. మరి ఎవరి ప్రతిపాదనతోనూ ఇక్కడ కాలువ నిర్మించారు. దాంతో రోడ్డు నిర్మించిన వైకాపా నాయకుడు ఉన్నం వాసుదేవనాయుడు ఇరిగేషన్‌శాఖ అధికారుల తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రధానమంత్రి గ్రామ సడక్‌లో రోడ్డు నిర్మాణం:**

తొట్టంబేడు మండలంలోని పెద్ద సింగమాల నుంచి గాబుచేను కు వెళ్లే ప్రధాన రహదారి గతంలో గుంతల మయంగా ఉండడంతో పిఎంజిఎస్ వై (ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన) నిధులు కింద 4.85 కోట్ల వ్యయంతో నిర్మించారని వాసుదేవనాయుడు వివరించారు. ఈ దారి పక్కన ఇరిగేషన్ అదికారుల అనాలోచిత నిర్ణయంతో ప్రమాదాల నిలయంగా మారిందన్నారు. అయితే ఇరిగేషన్ అధికారులు కాసులకు కక్కుర్తి పడి తారు రోడ్డును ఎప్డిఆర్ నిధుల కింద లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి నూతనంగా నిర్మించిన తారు రోడ్డు పక్కన 5 అడుగులు త్రవ్వేసి కాలవను ఏర్పాటు చేశారు. ఈ కాలవ ప్రమాదకరంగా మారింది ఈ మార్గం గుండా చిన్నసింగమాల నుంచి పెద్ద సింగమాల, గుర్రప్ప నాయుడు కండ్రిగ, గురుకుల పాలెం, గాబుచేను, కొమ్మనగుంట, పొయ్య గ్రామాల ప్రజలకు ఈ దారే ప్రధాన రహదారి నిత్యం ఈ రహదారి గుండా పలు వాహనాలు వెళుతుంటాయి. రాత్రి సమయాలలో ఎదురుగా వచ్చే వాహనాలకు పక్కకు తప్పించబోయి ఈ కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. ఈ కాలువ ఆరడుగుల లోతు మేర లోడడం వలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని చుట్టు పక్కల గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు కాలువ లేని చోట కాలవను సృష్టించి మరి పనులు చేపించారు ఫీల్డ్ నెంబర్ 47 లో 99 సెంట్లు, ఫీల్ నెంబర్ 48 లో 1 ఎకరా రెండు సెంట్లు భూమి ఉన్నదీ అయితే కాసులకు కక్కుర్తి పడి ఈ కాలవను నిర్మిస్తున్నా రని చుట్టుపక్కల గ్రామాల వారు గుసగుసలాడు తున్నారు. వర్షాకాలం వస్తే 4.85 కోట్ల రూపా యలతో నిర్మించిన ఈ రహదారికి ప్రమాదం పొంచి ఉన్నది ఈ ఇరిగేషన్ అధికారులు, చెరువలను, కాలవలను, గుంటలను మింగేస్తున్నారు. అధికారులకు ముడుపులు ఇస్తే చాలు ఏ కాలవకైన అతనే పర్మిషన్ ఇస్తాడు రెవెన్యూ శాఖ కూడా ఆయనే పర్మిషన్ ఇస్తాడట ఈ తొట్టంబేడు మండలంలో ఉన్న ఇరిగేషన్ అధికారులపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. డి ఈ ప్రకాష్ రావును వివరణ కోరగా రోడ్డుకు అనుకొని కాలువ ఉన్నదని సమస్య వచ్చింది కాబట్టి సర్వే చేసి ఇస్తామని సమాధానం చెప్పటం గమనార్హం.

# కన్నుల పండువగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం

-శ్రీమహావిష్ణువు అలంకరణలో కోదండరాముడు

-అంగరంగ వైభవంగా గరుడ వాహనసేవ





చంద్రగిరి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్థానిక టిటిడి అనుబంధ శ్రీకోదండరామస్వామి వారి ఆలయంలో రాములవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం శ్రీసీతారామలక్ష్మణ సమేత భరతశత్రుఘ్ను హనుమ స్వామి వార్లకు అభిషేకం నిర్వహించి, విశేష అలంకరణలతో భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు. ఉదయం ఆలయ ఆవరణలోని మండపంలో ఆలయ కంకణభట్టార్ శ్రీనివాస భట్టార్ ఆధ్వర్యంలో అర్చకులు శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. యుగపురుషుడు, ఆదర్శప్రాయుడైన శ్రీరామచంద్రుడు సీతాదేవిని పరిణయమాడే ఘట్టం భక్తులకు కనువిందు చేసింది. సాయంత్రం శ్రీరామచంద్రుడు విశేష అలంకృతుడై శ్రీమహావిష్ణువు అవతారంలో తన నిత్యవాహనమైన గరుడ వాహనంపై అధిష్టించి చంద్రగిరి పట్టణ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఈ వాహన సేవలో మహిళలు స్వామి వారికి నారికేళ కర్పూర నీరాజనాలర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ నాగరత్న, సూపరింటెండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దినేష్, ఓఎస్‌ఓలు బెల్లంకొండ ప్రసాద్, రామకృష్ణ, పరిచారిక రామాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

## మోంటెస్సోరి విద్యే...పిల్లల భవిష్యత్తుకు పునాది

-అడిషనల్ కమిషనర్ శారదా దేవి




తిరుపతి విద్య, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : తిరుపతిలోని మహతి ఆడిటోరి యంలో విశ్వాస్ మోంటెస్సోరి స్కూల్ నిర్వహించిన సెకండ్ యాన్యువల్ డే వేడుకలు ప్రజ్ఞ విశ్వాస్ ఉత్సవ్ 2026 పేరుతో ఘనంగా జరిగాయి. చిన్నారుల కళాత్మక ప్రదర్శనలతో కార్యక్రమం సందడి వాతావరణం లో కొనసాగింది. ఈ వేడుకలకు తిరుపతి నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ శారదా దేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, చిన్నారుల ప్రాథమిక విద్య వారి భవిష్యత్తుకు బలమైన పునాదిని వేస్తుందని తెలిపారు. మోంటెస్సోరి విధానం పిల్లల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు వారి సమగ్రాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. బెంగళూరుకు చెందిన మోంటెస్సోరి ట్రైనర్ దీప రవిచంద్రన్ మాట్లాడుతూ, ఈ విధానం ద్వారా పిల్లలు స్వయంగా నేర్చుకునే అలవాటు పెంపొందుతుందని చెప్పారు. పరిశీలన, ఆలోచన, స్వతంత్ర నిర్ణయ సామర్థ్యాలు చిన్నప్పటి నుంచే అభివృద్ధి చెందుతాయని వివరించారు. స్కూల్ ఫౌండర్ అండ్ ప్రిన్సిపాల్ వినీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్లే క్లాస్ నుంచి యూకేజీ వరకు చదువుతున్న చిన్నారులు నృత్యాలు, నాటికలు, గీతాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వారి ప్రతిభకు తల్లిదండ్రులు, అతిథులు ప్రశంసలు కురిపించారు. ఈ యాన్యువల్ డే కార్యక్రమాన్ని శ్రీ వాణి సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సాధించిన విజయాలను నిర్వాహకులు వెల్లడించారు. భగవద్గీత పోటీలలో రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం సాధించడం, అలాగే బెస్ట్ ప్రీ స్కూల్ అవార్డు అందుకోవడం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచిన అంశాలుగా పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## శ్రీసిటీలో 70 కోట్ల పెట్టుబడితో రాక్‌వర్త్ పరిశ్రమ విస్తరణ

-సీఎస్ఆర్ ద్వారా 100 మంది పిల్లలకు విద్యా సాయం



సత్యవేడు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఆఫీస్ ఫర్నిచర్ తయారీ అగ్రగామి సంస్థ రాక్‌వర్త్ సిస్టమ్స్ ఫర్నీచర్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, సుమారు 70 కోట్ల పెట్టుబడితో తమ శ్రీసిటీ తయారీ యూనిట్‌ని విస్తరించనుంది. నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభం సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీఈవో శైలేష్ కుమార్ సింగ్‌కుటుంబ సభ్యులతో కలసి కంపెనీ ఆవరణలో సంప్రదాయ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ విస్తరణ ప్రణాళికను ప్రకటించారు. అలాగే కార్పొరేట్ సామాజిక బా ధ్యతలో భాగంగా తన తల్లి జ్ఞాపకార్థం మీనాదేవి మెమోరియల్ ఫౌండేషన్ పేరిట ఆర్థికంగా వెనుకబడిన కంపెనీ కార్మికుల కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్యా సహాయం అందిస్తున్నట్లు శైలేష్ కుమార్ గుర్తు చేశారు. 2026-27 విద్యా సంవత్సరానికి 37 మంది కొత్త లబ్ధిదారులకు సుమారు 67 లక్షల విలువైన విద్యా సహాయం చెక్కులను పంపిణీ చేసిన ఆయన దీంతో కలిపి ఇప్పటి వరకు 100 మంది పిల్లలకు ఈ సాయం అందించామని తెలిపారు. దీనిపై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ప్లాంట్ విస్తరణలో శ్రీసిటీ పారిశ్రామిక వృద్ధికి తోడ్పడడమే కాకుండా, సంస్థ చేపట్టిన విద్యా చేయూత కార్యక్రమాలు ఆదర్శనీయమంటూ రాక్‌వర్త్ యాజమాన్యాన్ని అభినందించారు.

## గంగమ్మ ఆలయంలో రాజకీయ వ్యాఖ్యలు నిషేధం

-భక్తులకు ఆటంకం కలిగించేలా కార్యక్రమాలు వద్దు




తిరుపతి, ఏప్రిల్ 3ప్రభాతవార్త: తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో రాజకీయ వ్యాఖ్యలు చేయడం, రాజకీయంగా కార్యక్రమాలు చేపట్టడం నిషేధిస్తూ దేవాదాయశాఖ ఉత్తర్వులు అమలుచేసింది. తిరుపతిలో చాలా పురాతనమైన ప్రసిద్ధిగాంచిన దేవాలయంలో ఉన్న అమ్మవారు ఎంతో మహిమగల వారుగా భక్తులచేత పూజలందుకుంటున్నారు. అమ్మవారిని దర్శించు కొనుటకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. భక్తులు దేవాలయమునకు అమ్మవారిని భక్తి భావముతో పూజించుకొనుటకు మాత్రమే రావలెనని తెలిపింది. వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అయినట్లు నేటి ఉదయం తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం వద్ద రాజకీయంగా రెచ్చగొట్టేలా ప్రత్యేక పూజలు నిర్వహించరాదని సూచించింది. ఆధ్యాత్మిక భావాలకు భంగం కలగకుండా చూడటం కోసం దేవాదాయ ధర్మాదాయశాఖ చట్టం ప్రకారము ఆలయ ప్రాంగణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు,రాజకీయ ప్రసంగాలు చెయ్యకూడదని ,ఆలయ పవిత్రతకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడుననీ ఆలయ ఈ ఓ జయకుమార్ తెలిపారు.

## మాటల్లో కాదు...చేతల్లో చూపుతున్న ముఖ్యమంత్రి

-గాలి సారధ్యంలో రాజధాని సంబరాలు



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఐదేళ్ళు పరిపాలించిన వైకాపా నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల అంధ్రాగా పరిపాలనను చంద్రబాబునాయుడుకు అప్పగిస్తే అభివృద్ధి ఆంధ్రాగా తీర్చి దిద్దుతున్న ఘనత దక్కించుకున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాలి చలపతి నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన సారధ్యంలో 'రాజధాని సంబరాలు' జరుపుకున్నారు. ఈ సందర్భంగా చలపతి నాయుడు మీడిమాతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధియే పరమావధిగా పరిపాలన సాగిస్తున్న చంద్రబాబు నాయుడుపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సెటైర్లు వేయటం బాధాకరమన్నారు. ఐదేళ్ల పరిపాలించిన నాయకుడు సాధించలేని ప్రగతిని మన రాష్ట్రానికి రాజధాని 'అమరావతి' అని నిర్ధాంచి చట్టబద్దత చేస్తే నోర్చుకోలేని వైకాపా నాయకుడు మావగన్ అంటూ విమర్శించటం ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనం అన్నారు. రాజధాని దేశానికే తప్ప రాష్ట్రానికి ఉండదని వ్యాఖ్యానించటం రాష్ట్రానికి సంబంధించి ఆయన అభిప్రాయానికి నిదర్శనం అన్నారు. ఐదేళ్ళ పాటు ఢిల్లీచుట్టూ తిరిగి తన కేసుల మాఫీకి సంబంధించి చర్చించారు తప్ప ఏ రోజైనా రాష్ట్రాభివృద్ధికి సంబంధించి చర్చించారా? అని చలపతి నాయుడు ప్రశ్నించారు. నేడు చంద్రబాబు నాయుడు రెండేళ్ళలో ఎన్నో సార్లు కేంద్రం చుట్టూ తిరిగి అభివృద్ధికి నిధులతో పాటు రాష్ట్రానికి రాజధాని సాధించారన్నారు. ఓ వైపు పోలవరంతో రైతులను సస్యశ్యామలం చేయాలని మరో వైపు అమరావతి రాజధానిగా పరిశ్రమలు, విద్యాసంస్థలు వేల ఎకరాల భూములు అందించిన రైతుల కలలను సాకారం చేయటానికి ఆహర్నిశలు ప్రయత్నిస్తుంటే దానిని రాజకీయం చేయటం శోచనీయం అన్నారు. జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యానాలు ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఐదేళ్ళ పాటు అరాచక, దాడుల పరిపాలనను సాగించిన ఆయనకుజనం బుద్ది చెప్పినా ఇంకా తగుదనమ్మా అంటూ మాట్లాడటం గమనిస్తే హాస్యాస్పదం అన్నారు. ఆయన నేడు మాట్లాడగల్గుతున్నాడంటే చంద్రబాబునాయుడు శాంతి పాలనకు నిదర్శనం అన్నారు. జగన్మోహన్‌రెడ్డి లా పరిపాలిస్తే వైకాపా నాయకులు బయట తిరిగే వారా? అని చలపతి నాయుడు ప్రశ్నించారు. ఇప్పటికైనా అభివృద్ది చేస్తున్న వారిని ప్రోత్సహించాలని లేదంటే మౌనంగా చూడాలని ప్రతి రోజూ ప్రచారం కోసం అవాక్కులు చెవాక్కులు పేలటం సరికాదన్నారు.

## మావిగన్ కేవలం డైవర్ట్ పాలిటిక్స్:తేజోవతి



రేణిగుంట ఏప్రిల్ 3 ప్రభాతవార్త: అమరావతి రాజధాని కావడం నచ్చక మావిగన్ పేరుతో వైసిపి డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్న దని బిజెపి నేత, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోవతి అన్నారు. రేణిగుంట మండలం గాజులమండ్యం కేఎల్ఎం సర్కిల్ వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటించడంపై ఎన్డీఏ కూటమినేతలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని పలువురికి పంచిపెట్టి విజయోత్సవం జరుపుకున్నారు. సందర్భంగా పలువురు టిడిపి, బిజెపి, జనసేన నేతలు సంయుక్తంగా మాట్లాడుతూ అమరావతిని రాజధాని నగరంగా ఉభయసభల్లో బిల్ పాస్ అయ్యేలా కృషిచేసి శాశ్వత రాజధానిగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, అన్ని పార్టీలకు చెందిన ఎంపీలు, రాజ్యసభ , అసెంబ్లీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన రాజధానిగా అమరావతి నగరాన్ని ప్రకటించడం ఆనందదాయకమని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు చిన్నారెడ్డి, మైనార్టీ నాయకుడు నవాబ్, రేణిగుంట క్లస్టర్ ఇంచార్జ్ డి.పుష్పనాదం, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, బిజెపి ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, బిజెపి నాయకుడు, జిల్లా ముదిరాజ్ సంఘం కన్వీనర్ కుర్రకాల వేణు, బిజెపి జిల్లా సెక్రెటరీ రామచంద్రపురం హరినాథ్ రెడ్డి జనసేన మండల అధ్యక్షుడు నాగరాజు, పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి మ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల పాలనలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేశా !

తొట్టంబేడు పంచాయతీ సర్పంచ్ సుబ్బయ్య



తొట్టంబేడు ఏప్రిల్ 3 ప్రభాతవార్త: కుటుంబ రాజకీయ నేపథ్యం లేకుండా మొదటిసారిగా రాజకీయంలోకి వచ్చి అత్యధిక మెజారిటీతో గెలిచి తొట్టంబేడు పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికై ప్రజలతో మమేకమై ఎక్కడ ఏ సమస్య చెప్పినా వెంటనే పరిష్కరిస్తూ అటు పంచాయతీ ప్రజలకు అధికారులకు అందుబాటులో ఉంటూ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత తొట్టంబేడు పంచాయతీ సర్పంచ్ సుబ్బయ్య కే దక్కుతుంది. శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు పంచాయితీలో 2021 నుండి 2026 ఏప్రిల్ రెండో తేదీ వరకు ఐదేళ్లు సర్పంచ్‌గా సుబ్బయ్య కొనసాగారు. ఈ ఐదేళ్ల పాలనలో ప్రజలు తమపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు వారికి ఇచ్చిన హామీలను దాదాపుగా పూర్తి చేశానని ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం బోర్లు వేయడం, పైపు లైన్లు ఏర్పాటు చేయడం వంటివి చేసి ప్రతి ఇంటికి తాగునీటి కొళాయి అందించి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చేసినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ సమస్యలు ఉన్నచోట కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ట్రాన్స్ఫార్మర్లు కూడా ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా పలు గ్రామాల్లో డ్రైనేజీ కాలువలు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఆర్వో ప్లాంట్ లు ద్వారా గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధ జలాన్ని అందించే విధంగా చేశామన్నారు. రోడ్లు లేక ఇబ్బందిగా ఉన్నచోట సిసి రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలతో మమేకమైనమని అన్నారు. ఏప్రిల్ 2వ తేదీకి సర్పంచ్ పదవి కాలం పూర్తి కావడంతో సర్పంచ్ సుబ్బయ్యకు పంచాయతీ ప్రజలు, నాయకులు, అధికారులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు క్షమాపణలు చెప్పాలి

**తొట్టంబేడు ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**



కుల అహంకారమో? అధికార దుర హంకారమో? ఏదైతేనేమి స్పీకరు అయ్యన్నపాత్రుడు ఒక డప్పు కళాకారుడిపై పబ్లిగ్గా చేయి చేసుకున్నాడనీ ఇది చాలా శోచనీయం బాధాకరమని వైకాపా రాష్ట్ర ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి చింతా రాజేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పదవి హోదాలో వున్న ఆయన విషక్షణ కోల్పోయి తన కార్యక్రమానికే డప్పు కొడుతున్న ఒక యస్సీ డప్పు కళాకారుణ్ణి పోలీసుల సమక్షంలోనే చెంపపై కొట్టి అవమానించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కూటమి నాయకుల కపటప్రేమలపై ఇప్పటికైనా మేలుకోవాలన్నారు.

## పిల్లలకు బట్టలు పంపిణీ



**ఏర్పేడు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పేడు మండలం చిందేపల్లి ఎస్టీ కాలనీ పిల్లలకు కొత్త బట్టలు యువనేస్తం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్, యువ నేస్తం ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మునిశేఖర్, వినోద్‌లు మాట్లాడుతూ గిరిజన పిల్లలు బాగా చదువు కుంటేనే ఎస్టీ కాలనీలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి యువనేస్తం అసోసియేషన్ దాతల సహాయంతో కృషి చేస్తుందని తెలిపారు. గిరిజన పిల్లలకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాలంట్రీలు మోనిక, తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో సుప్రీం కోర్టు జడ్జి

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం సుప్రీం కోర్డు జడ్జి జస్టీస్ సదీప్‌మెహతా కుటుంబసభ్యులతో పూజలు జరిపించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఇఒ బికె వెంకటేశులు, ప్రోటోకాల్ ఎపిఆర్ఓ రవి ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డిలు స్వాగతం పలికారు. వేదపండితుల వేద మంత్రాలతో స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనాలు చేసారు. స్వాగతం పలికిన వారిలో బోర్డు సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, చిత్తూరుజిల్లా జడ్జిఅరుణ సాగరిక, తిరుపతి కోర్టు ప్రోటోకాల్ జడ్జి గురునాధం, హైకోర్టు ప్రోటోకాల్ జడ్జి శ్రీనివాసనాయక్ కోర్టు పర్యవేక్షకులు రవిలు ఉన్నారు. కాగా రాజస్థాన్ హైకోర్టు జస్టిస్ ముకేష్‌రాజ్‌పురోహిత్ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లనుద ర్శించుకున్నారు.

## వాయులింగేశ్వరుని దర్శించుకున్న రావత్

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రదాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ బికె వెంకటేశులు, ఎపిఆర్ఓ రవి, శ్రీకాళహస్తి తహశీల్దార్ అనిల్‌లు స్వాగతం పలికారు. ఉమ్మడి చిత్తూరుజిల్లా కలెక్టర్‌గా దీర్ఘకాలం పని చేసిన రావత్‌కు శ్రీకాళహస్తీశ్వరాలయంలో విడదీయరాని అనుబంధం ఉంది. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికిమృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు.

## శ్రీకాళహస్తీశ్వరలయంలో దళారులను అరికట్ట వేయలేరా?

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారులు రక రకాల వేషాల్లో దర్శనమిస్తున్నారు. అయితే నిత్యం కొందరు రెగ్యూలర్ దళారులు ఆలయం పరిసరాల్లో సంచరిస్తూ పార్కింగ్ వద్ద తిష్టివేసి భక్తును ఆకర్షిస్తూ టోపి వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ సంఘటన చోటు చేసుకుంది. తాము జర్నలిస్టు అని తనకు తిరుగులేదని కొందరు నకిలీ మీడియా ప్రతినిదులు తయారౌఐతున్నారు. దాంతో అదికారులు కూడా సందిగ్ధంలో పడుతున్నారు. ఎవరిని ఆపితే ఏమౌతుందో ఎవరి వద్ద నుంచి ఫోన్ కాల్ తీసుకొని తిట్లు తినాలో తెలియక చూసి చూడనట్లు వదలిపెడుతున్నారు. మీడియా ప్రతినిధి అని ఓ యువకుడు కార్‌పార్కింగ్ వద్ద ఓ పార్టీని పరిచయం చేసుకొని 'సుదర్శనం చేయిస్తానంటూ' మాయ మాటలు చెప్పి వారిని తన వెంట తీసుకెళ్ళినట్లు తెలిసింది అయితే ఆ భక్తుల కోసం ఆలయాధికారులు అప్పటికే ప్రోటోకాల్ మేరకు నిరీక్షిస్తుండగా తెలివి గల మీడియా ప్రతినిది వారిని దారి మళ్లించారు. అయితే ఎట్టకేలకు ఆలయాధికారులు స్వామి వారి గర్భగుడి వద్ద గుర్తించగలిగారు. అప్పటికే సుదర్శనం చేయిస్తానంటూ ఒక్కొక్కరికి రూ.3వేల రూపాయల చొప్పున నలుగురిని దర్శనాలకు తీసుకొచ్చినట్లు సమాచారం అసలు రహస్యం బయట పడడంతో అక్కడి నుంచి పలాయనం చిత్తగించాడు. అయితే ఈ వ్యక్తికి గాడ్‌ఫాదర్ ఎవరో ఆ ముక్కంటీశునికే ఎరుక. అధికారులు, నాయకులు ఆలయంలో దళారులే లేదని చెబుతుండగా మరి ఇదేమిటో?

## మండలం అధ్యక్షుడిగా శివకుమార్

**సత్యవేడు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**



సత్యవేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పదవి ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్న మండల అధ్యక్షులు నియామకానికి సంబంధించిన సంధ్యక్తతన తెరదించారు. సత్యవేడు మండల అధ్యక్షులుగా పరుచూరి శివకుమార్ నాయుడు నియమితులయ్యారు. బాలకృష్ణాపురం గ్రామానికి చెందిన పరుచూరి శివకుమార్ నాయుడు టీడీపీ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ గతంలో జరిగిన సార్వత్రిక స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి విశేషంగా కృషి చేశారు. దీన్ని గుర్తించడంతో పాటు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి అండదండలు పుష్కలంగా లభించడతో టీడీపీ మండల అధ్యక్షుల పదవి శివకుమార్‌నాయుడు వరించింది. పైగా టీడీపీ మండల అధ్యక్షులు స్థానానికి స్థానికంగా ఇద్దరు ముగ్గురు గట్టిగా పోటీ ఇచ్చిన చివరకు శివకుమార్‌నాయుడు వైపే టీడీపీ హై కమాండ్ మొగ్గుచూపింది. ఈ నేపథ్యంలో టీడీపీ మండల అధ్యక్షుడు నియామకం సంబంధించి జాబితా రెండు రోజుల క్రితమే తిరుపతి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి చేయడంతో శుక్రవారం ఈ మేరకు జాబితా విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు.

## రాజధానికి చట్టబద్ధతపై...శ్రీకాళహస్తిలో దేశం సంబరాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**



విభజన జరిగిన 12 సంవత్సరాలకు కూడా రాజధాని లేక పరిశ్రమలు రాక రాష్ట్రం అభివృద్ధి చెందక చదువుకున్న యువతీ యువకులు ఉపాధి కోసం విదేశాలు, ఇతర రాష్ట్రాలకు తరలుతుండగా చోద్యం చూసిన అభివృద్ధి నిరోధకులు నేడు ఓర్చుకోలేక విమర్శలు గుప్పించటం దారుణమని శ్రీకాళహస్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు ద్వజమెత్తారు. పార్టీ అదేశాల మేరకు శుక్రకవారం పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండు సర్కిల్‌లో ప్రదాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డెప్యూటి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మందికి మిఠాయిలు పంచిపెట్టారు. రంగులుచల్లుకుంటూ సంబరాల జరుపుకున్నారు. అమరావతి రైతుల త్యాగానికి నేడు ఫలితం దక్కిందని అభివర్ణించారు. చట్టసభల్లో చట్టబద్ధత కల్పించిన కూటమి నాయకుల చొరవ ఎంత పొగిడినా తక్కువే అన్నారు. ఇంత కాలానికి ఆంధ్ర ప్రదేశ్‌కు శాశ్వత రాజధాని వచ్చిందన్నారు. ఇది కూటమి పాలనకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు బిఎల్‌ఏలు తెలుగు మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు, పాల్గొని జాతీయ జెండాలతో అమరావతి జైజై అమరావతి అని నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

## బాబు పేర...ముత్యాలమ్మకు అభిషేకాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**



అలుపెరగని పోరాటాలతో పలు కేంద్ర నాయకులతో సమావేశం అయి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గర్వించదగ్గ అంశంగా రాజధానికి చట్టబద్ధత కల్పించిన కూటమి నాయకుల పేర శుక్రవారం శ్రీకాళహస్తిలోని ముత్యాలమ్మ అలయంలో అమ్మవారికి అభిషేకాలు జరిపారు. తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు బూడిదవాకం రేణుకమ్మ సారధ్యంలో ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక కార్యక్రమాన్ని సాధించాలంటే ముఖ్యమంత్రి చంద్రాబాబునాయుడకే తగునన్నారు. ఆయనకు తోడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కావటంతో కేంద్రం నుంచి నిధులతో పాటు రాష్ట్రాభివృద్ధికి అవసరమైన అన్ని అనుమతులను సాధిస్తున్నారని ఆమె వివరించారు. గ్రామ దేవత ముత్యాలమ్మ ఆలయంలో రాహుకాల సమయంలో కూటమి నాయకులు చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, నారాలోకేష్, స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, భారత ప్రధాని నరేంద్రమోదీజీ, అమిత్‌షాలపేర అభిషేకాలు జరిపించారు. అలాగే భక్తులకు అన్నదానం జరిపారు., ఈ కార్యక్రమాల్లో రేణుకాదేవితో పాటు పార్టీ నాయకులు మాజీ జడ్‌పిటిసి వెంకటాచలం, ఏ రవిబాబు, వి,కుప్పయ్య, కే.సుబ్రమణ్యం, సిలోకేష్, జ్ఞాన ప్రసూనాంబ సిహెచ్, మహేష్, టి.శేష వర్ధన్, బి.వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జిగా... శ్రీకాళహస్తి యువకుడు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన జ్యూడిషియల్ పరీక్షల్లో (జడ్జి) శ్రీకాళహస్తికి చెందిన యువకుడు ఉత్తీర్ణుడయ్యారు. ఆయన జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పేరుగాంచిన తిరుకాల కుటుంబానికి చెందిన తిరుకాల ఉమా మహేష్ ఎంపికయ్యారు. రెండేళ్ళ క్రితం ఓ సామాన్య కుటుంబానికి చెందిన యువకుడు జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన విషయం విదితమే. రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ విడుదల చేసిన ఫలితాల్లో ఉమామహేష్ ఎన్నికైనట్లు ప్రకటించారు. శుక్రవారం శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కమిటి సభ్యులు పలువురు న్యాయవాదులు, ప్రముఖులు ఆయన్ను అభినందించారు.

## సర్పంచులకు ఘనంగా వీడ్కోలు పలికిన మాజీ ఎమ్మెల్యే

తొట్టంబేడు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని తొట్టంబేడు మండల సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో, వారిని గౌరవిస్తూ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఖిసర్పంచుల అభినందన సభను పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొట్టంబేడు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన పొయ్య కోగిల సక్కుబాయమ్మ, తటిపర్తి కోగిలి నాగేంద్ర, శివనాధపాళెం ఎం. ఆర్. జయంతి, బోనుపల్లె వెలుగు సిద్దయ్య, సాంబయ్యపాళెం దగ్గోలు సుజాత, ఇలగనూరు బొట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, తొట్టంబేడు కాపులూరు సుబ్రహ్మణ్యం, చోడవరం నాగోలు వెంకటరమణ రెడ్డి(మాజీ సర్పంచ్ సంఘాల అధ్యక్షుడు), కారకొల్లు కదిరి లత, పెన్నాళపాడు పోచినేని రేవతి, బసవయ్యపాళెం తోటకూర నాగమణి, చిటత్తూరు రాపూరు కృష్ణమూర్తి, చియ్యవరం కాశీ సుబ్రహ్మణ్యం సర్పంచులు అందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల కాలంలో తనపై నమ్మకంతో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పార్టీలకు అతీతంగా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల పంపిణీలో వారు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంతకుముందు, తమపై పూర్తి విశ్వాసంతో తమకు సర్పంచ్ పదవులను కట్టబెట్టి, గ్రామాల అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యేకు సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మధుసూదన్ రెడ్డి గజమాలతో సత్కరించి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, ఎంపీపీ నిర్మలమ్మ, మండల ప్రెసిడెంట్ కొగిలి సుబ్రహ్మణ్యం, కోవి చంద్రయ్య నాయుడు, భాస్కర్ ముదిరాజ్, మని నాయుడు, అల్లయ్య, వెంకీ, గంగాధరం, ముని రాజారెడ్డి, సుబ్బరాయుల్ రెడ్డి, ఉన్నం సునీల్ నాయుడు, కొప్పల మురళి, రాజు ప్రకాష్, గిరి, శ్రీను, ఎం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములకు ఊంజల సేవ

తిరుపతి,ఏప్రిల్ 3ప్రభాతవార్త:



తిరుపతి పెద్దకాపు వీధిలో వెలసిన శ్రీరామ భజన మందిరం లో శుక్రవారం సాయంత్రం సీతారాములకు ఊంజల సేవ రమణీయంగా నిర్వహించారు. స్థానికులు ఈ ఊంజల సేవలో పాల్గొని సీతారాములను దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. వైవి చలపతి రెడ్డి హరినాధమ్మ జ్ఞాపకార్థం కోగిలి చంద్రశేఖర్ రెడ్డి ,అనిత దంపతులు ఊంజల సేవలో ఉభయదారుల వ్యవహరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి, తొండము నాటి చంద్రశేఖర్ రెడ్డి , తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి ,విజయమ్మ , లోక ప్రభాకర్ నాయుడు ,లక్ష్మమ్మ ,ముని కృష్ణయ్య తదితర భక్తులు పాల్గొన్నారు

# తిరుపతి డివిజన్

## గుడ్‌ఫ్రైడే సందర్భంగా చర్చిల్లో ప్రార్థన

విజయపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



మండలంలో క్రైస్తవ చర్చిల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రార్థన నిర్వహించారు. పన్నూరులో సీఎస్ఐ చర్చిలో ఫాస్టర్ కనకరాజ్ ఆధ్వర్యంలో ప్రార్థనా సమావేశం నిర్వహించారు. క్రైస్తవ సోదరులు ఈస్టర్ జరుపుకునే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యూనియన్ మండల అధ్యక్షుడు సెల్వం, పలువురు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ సిటి సర్జరీ విభాగపు దిలీప్ మృతికి సంతాపం

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్ సి.టి.సర్జరీ విభాగం నందు కార్డియోథొరాసిక్ సర్జన్‌గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన డా. ద్రోణంరాజు దిలీప్ అనారోగ్యంతో స్విమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని శుక్రవారం స్విమ్స్ డైరెక్టర్ వారి పాత కార్యాలయం (కమిటీ హాల్) నందు శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ డా. ద్రోణంరాజు దిలీప్ చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడుతూ డాక్టర్ డి. దిలీప్ సేవలను కొనియాడుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. డా. ద్రోణంరాజు దిలీప్ స్విమ్స్ నందు 1992 సంవత్సరంలో సిటి సర్జరీ విభాగం నందు అసోసియేట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు స్వీకరించి ప్రొఫెసర్‌గా రిటైర్డ్ అయ్యారని తెలిపారు. స్విమ్స్‌లో 17 సంవత్సరాలు సి.టి. సర్జరీ విభాగం నందు కార్డియోథొరాసిక్ సర్జన్‌గా విశిష్ట సేవలు అందించారని, అనేక శస్త్రచికిత్సలు చేసిన అనుభవజ్ఞులని కొనియాడారు. డా. ద్రోణంరాజు దిలీప్ మృతికి సంతాపం తెలుపుతూ స్విమ్స్ వైద్యులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి గటించారు. ఈ సందర్భంగా స్విమ్స్ వైద్యులు డాక్టర్ సత్యవతి, డాక్టర్ అలోక్ సామంత్ రే, డాక్టర్ అల్లాడి మోహన్, డాక్టర్ శివ కుమార్, డాక్టర్ శివశంకర్ నర్సింగ్ సూపరింటెండెంట్ సునీత, హెడ్ నర్స్ సునీత, సిబ్బంది మురళి, పద్మనాభ రెడ్డి డాక్టర్ దిలీప్‌తో ఉన్న అనుబంధాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఫాకల్టీ వైద్యులు, సి.యం.ఓ డాక్టర్ మునస్వామి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ అభిజిత్ చౌదరి, డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ రుగ్మంగద, డిప్యూటీ రిజిస్ట్రార్ డా. యర్రమరెడ్డి, ఎ.డి.(పిఆర్) వి.రాజశేఖర్, ఎం.ఎస్.డబ్ల్యూ ప్రసాద్ సి.టి.సర్జరీ విభాగపు వైద్యులు, నర్సులు, స్విమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొని సంతాపాన్ని తెలిపారు.

## స్విమ్స్ ఫిజియోథెరపీ కళాశాల ఆధ్వర్యంలో వర్క్‌షాపు

*తిరుపతి హెల్త్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:*



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఫిజియోథెరపి, సైకియాట్రీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న వర్క్ షాపులో భాగంగా మొదటిరోజు శుక్రవారం శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. శ్రీకుమారి, సైకియాట్రీ విభాగాధిపతి డా. గణేష్ కుమార్, రిసోర్సు పర్సన్ డా. సంజీవ్ గుప్తా సంయుక్తంగా జ్యోతిని వెలిగించి వర్క్ షాపును ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ ఫిజియోథెరపీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇటువంటి వర్క్ షాపుల ద్వారా విద్యార్థులు తమ జ్ఞానం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గురుగ్రామ్ యూనివర్సిటీ, ఢిల్లీకి చెందిన రీసెర్చ్, డెవలప్మెంట్ డీన్ మరియు చైర్ పర్సన్ డా. సంజీవ్ గుప్తా రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి నాడీకండరాల ఫిజియోథెరపీ మరియు మానసిక రుగ్మతలలో ఉపరితల ఎలక్ట్రోమయోగ్రఫీ యొక్క మౌలికాంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. శ్రీకుమారి మాట్లాడుతూ ఈ వర్క్ షాపు నిర్వహించేందుకు అనుమతినిచ్చిన స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా ఆర్.వి.కుమార్, స్విమ్స్ డీన్ అలోక్ సచన్, రిజిస్ట్రార్ అపర్ణ ఆర్ బిట్లా, ఫిజియోథెరపి ప్రిన్సిపాల్ డా. మాధవికు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సైకియాట్రీ విభాగాధిపతి డా. గణేష్ కుమార్ సహకారం అందించినట్లు తెలిపారు. సైకియాట్రీ విభాగాధిపతి డా. గణేష్ మాట్లాడుతూ ఇలాంటి సంయుక్త కార్యక్రమాలు క్లినికల్ ప్రాక్టీస్ మెరుగుపరచడంలో, ముఖ్యంగా టెన్షన్ హెడ్‌ఏక్ మరియు ఇతర సైకియాట్రిక్ సమస్యల నిర్వహణలో ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపి అధ్యాపకులు డా. కె. సెంథిల్ కుమార్, డా. జి. కామేశ్వరి, డా. ఎస్. రాఘవకృష్ణ. డా మూడే గోవిందు నాయక్, స్విమ్స్ ఫిజియోథెరపీ కళాశాల విద్యార్థులు, జెమ్స్ కళాశాల, శ్రీకాకుళం ఫిజియోథెరపీ కళాశాల విద్యార్థులు, స్విమ్స్ అలుమిని పోస్ట్ గ్రాడ్యుయేట్ సైకియాట్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్మార్గం స్వర్గానికి రాచమార్గం : రేహాన్

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు మన ప్రవక్తలు ఆచరించిన సన్మార్గాన్ని అనుసరిస్తూ స్వర్గానికి రాచమార్గం ఏర్పాటు చేసుకోవాలని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం జామియామస్‌జిద్‌లో ముస్లిం సోదరులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలోని ఏ ఇంటిలో చూసినా వివాదాలు, విభేదాలు, అశాంతి చోటు చేసుకకుంటుంది. కారణం మనం అల్లాహ్‌ను విస్మరించటమే. నేడు మనం ప్రవక్తలు ఆచరించిన విధానాలను విస్మరిస్తున్నాము. అల్లాహ్ స్పష్టంగా తన దివ్యఖుర్ఆన్‌లో పేర్కొన్న ఆదేశాలను ఆచరించటం లేదు. మనం ఈ జీవితం శాశ్వతం అని భ్రమిస్తూ దైవ మార్గాన్ని తుంగలో తొక్కుతున్నాము. ప్రతిదీ తమ ఇష్టారాజ్యంగా మలచుకుంటూ ఇదే నిజమైన ఇస్లాం అని భ్రమిస్తున్నాము. ఈ భ్రమ తొలగాలి. ఈ జీవితం శాశ్వతం కాదనే సత్యాన్ని తెలుసుకోవాలి. ఎంత సేపటికి సమాజం దారితప్పింది. కుటుంబంలోని సభ్యులు మాట వినటం లేదు. వాడు బాగా లేదు వీడు బాగాలేదనే వాదనకు స్వస్తి చెప్పాలి. దివ్యఖుర్ఆన్‌లో స్పష్టంగా మొదట మనల్ని మనం సంస్కరించుకోవాలి. అదే నిజమైన మార్పు. మనం దైవ మార్గాన్ని ఎంచుకొని మన ప్రవక్తల జీవితాలను ఆదర్శవంతంగా మార్గదర్శకంగా మలుచుకకుంటూ సమాజం బాగుంటుంది.. మనల్ని మనం పెడదోవను నడుస్తూ ఇతరుల మీద నిందలు వేయటం సరి కాదన్నారు. కాబట్టి మరణం తరువాత జీవితమే అసలైన జీవితం అనే నగ్న సత్యాన్ని తెలుసుకోవాలని రేహాన్ పిలుపు నిచ్చారు.